## లడ్డూ వ్యవహారంలో మూడు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నాం: సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

అమరావతి : తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంలో సిట్ రెండో రోజు కూడా విచారణ షురూ చేసింది. తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్ సభ్యులు మరోసారి సమావేశం అయ్యారు. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలోని సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణ కొనసాగించాలని నిర్ణయించారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అడిషనల్ ఎస్పీ వెంకటరావు నేతృత్వంలో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు. విచారణలో భాగంగా... సిట్ అధికారులు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ జీఎం ఇచ్చిన ఫిర్యాదులోని అంశాలను పరిశీలించారు. టీటీడీ బోర్డు దగ్గర్నుంచి, ఇతర అధికారులు, సిబ్బంది పాత్ర వరకు సమగ్రంగా దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. సిట్ అధికారుల్లోని ఓ బృందం తమిళనాడులోని దుండిగల్ వెళ్లి, టీటీడీకి నెయ్యి సరఫరా చేసే ఏఆర్ ఫుడ్స్ సంస్థను పరిశీలించనుంది. మరో బృందం తిరుమలలోని లడ్డూ పోటు, విక్రయ బృందాలను, లడ్డూ తయారీకి ఉపయోగించే ముడిసరుకులను పరిశీలించనుంది. లడ్డూ తయారీలో పాల్గొంటున్న శ్రీవైష్ణవులను సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. మరో బృందం టీటీడీ పరిపాలనా భవనంలో విచారణ చేపట్టనుంది. నెయ్యి కొనుగోలు, సరఫరా అంశాల్లో టీటీడీ, ఏఆర్ ఫుడ్స్ డెయిరీ మధ్య జరిగిన ఒప్పందాలను పరిశీలించనుంది. కాగా, ఇవాళ పోలీస్ గెస్ట్ హౌస్ లో భేటీ అనంతరం సిట్ అధికారులు టీటీడీ ఈవో జె.శ్యామలరావును కలిశారు. తిరుపతిలోని ఈవో బంగ్లాలో ఈ సమావేశం జరిగింది. అనంతరం, సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మీడియాతో మాట్లాడారు. లడ్డూలో ఉపయోగించే నెయ్యి కల్తీ వ్యవహారంపై లోతైన దర్యాప్తు చేస్తామని చెప్పారు. దీనిపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసును సిట్ కు బదిలీ చేస్తున్నట్టు తెలిపారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ ఫుడ్స్ డెయిరీపై విచారణ చేపడతామని వెల్లడించారు. సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి విచారణలో పాలుపంచుకుంటారని ఐజీ వివరించారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ విచారిస్తామని, దీనిపై నివేదిక సమర్పించడానికి కాలపరిమితి ఏమీ లేదని స్పష్టం చేశారు.

## నస్రల్లాను తుదముట్టించిన ఆపరేషన్ జరిగిందిలా...

ఢిల్లీ : 'ఆపరేషన్ న్యూ ఆర్డర్'.. హిజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను తుదముట్టించేందుకు ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ ఇది. నస్రల్లా కదలికలపై నెలల తరబడి నిఘా పెట్టిన ఇజ్రాయెల్.. ఎప్పటికప్పుడు సమాచారం సేకరించింది. పక్కాగా ప్లాన్ చేసి బాంబుల వర్షం కురిపించి నస్రల్లాను అంతం చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన 69వ స్క్వాడ్రన్ పాల్గొంది. హట్‌జెరిమ్ ఎయిర్‌బేస్ కేంద్రంగా పనిచేసే ఈ స్క్వాడ్రన్ ను 'హామర్స్' అని కూడా వ్యవహరిస్తారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న వారిలో సగం మంది రిజర్విస్టులే.. అంటే పూర్తిస్థాయిలో సైనికులు కాదు. ప్రత్యేక సందర్భాలు, ఆపరేషన్లు చేపట్టినపుడు ఇజ్రాయెల్ బలగాలు వీరి సేవలను ఉపయోగించుకుంటాయి. మిగతా సమయాల్లో వారు సాధారణ జీవితం గడుపుతుంటారు. నస్రల్లా కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతున్నప్పటికీ ఇజ్రాయెల్ దాడులను వాయిదా వేస్తూ వచ్చింది. నెతన్యాహు మంత్రివర్గంలో కొంతమంది వ్యతిరేకించడమే దీనికి కారణమని తెలుస్తోంది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' పై సుదీర్ఘంగా చర్చ జరిగిందని, సోమవారం మొదలైన ఆపరేషన్ ప్లానింగ్ బుధవారం జోరందుకుందని సమాచారం. ఐరాస సమావేశాల కోసం నెతన్యాహు అమెరికా వెళుతూ విమానంలో కూడా దీనిపై చర్చలు జరిపారట.. ఇక న్యూయార్క్ లో జరిగిన జనరల్ అసెంబ్లీలో పాల్గొన్న నెతన్యాహు.. సభలో ప్రసంగించే ముందు నస్రల్లాపై బాంబు దాడికి బలగాలకు అనుమతిచ్చారు. లెబనాన్ లో నస్రల్లాపై దాడులు చేయడానికి హామర్స్ స్క్వాడ్రన్ ఎఫ్ -15 రామ్ ఫైటర్ జెట్స్ ను ఉపయోగించింది. ఈ ఆపరేషన్ నేపథ్యంలో హాట్ జెరిమ్ ఎయిర్ బేస్ కు కొత్త కమాండింగ్ ఆఫీసర్ ను నియమించారు. బ్రిగేడియర్ జనరల్ అమిచయ్ లెవనె పర్యవేక్షణలో హామర్స్ స్క్వాడ్రన్ ఆపరేషన్ న్యూ ఆర్డర్ చేపట్టింది. హిజ్బొల్లా ప్రధాన కార్యాలయంపై దాడులకు ఎఫ్ - 15 ఫైటర్ జెట్లు బయలుదేరి వెళ్లాయి. టార్గెట్ పై సెకనుకు రెండు బాంబుల చొప్పున 80 బాంబులను జార విడిచాయి. దీంతో క్షణాలలోనే ఆరు భారీ భవంతులు నేలమట్టమయ్యాయి. అమెరికా సమకూర్చిన బాంబులనే ఈ దాడిలో వాడినట్లు తెలుస్తోంది. అమెరికాలో తయారైన బీఎల్ యూ -109 బాంబులకు జేడామ్ ప్రిసిషన్ గైడెడ్ కిట్లు అమర్చి దాడి చేశారు. ఆపై సాయంత్రం వేళలో ఫైటర్ జెట్లు హాట్ జెరిమ్ ఎయిర్ బేస్ కు చేరుకున్నాయి.

## కాన్పూర్ టెస్ట్: వాన దెబ్బకు మూడో రోజు ఆట కూడా రదు

మొదటి పేజి తరువాయి

నిన్న రెండో రోజు ఆటను పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఇవాళ కూడా ఇక్కడి గ్రీన్ పార్క్ స్టేడియం వర్షంతో తడిసి ముద్దవడంతో మూడో రోజు ఆట సైతం ఒక్క బంతి పడకుండానే రద్దయింది. ఈ మ్యాచ్ లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బంగ్లాదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్ లో 3 వికెట్లకు 107 పరుగులతో ఆడుతున్నప్పుడు నిలిచిపోయిన ఆట... మళ్లీ మొదలుకాలేదు. ఇవాళ మధ్యాహ్నం కూడా మైదానాన్ని పరిశీలించిన అంపైర్లు... ఆట కొనసాగించడం సాధ్యం కాదని తేల్చేశారు.

## పాకిస్థాన్ కర్మ ఫలం అనుభవిస్తోంది.. ఐరాసలో జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

కర్మ ఫలం అనుభవిస్తోందని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఎవరు చేసుకున్న కర్మ వారు అనుభవించాల్సిందేనని అన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే విధానం ఎన్నటికీ విజయవంతం కాబోదని జోస్యం చెప్పారు. ఈమేరకు ఐక్యారాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్ లో జైశంకర్ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్ పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలను జైశంకర్ ఖండించారు. పీవోకే సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం లభించదని, అక్కడి నుంచి పాక్ బలగాలు వెళ్లిపోవడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమని తేల్చిచెప్పారు. పొరుగు దేశాలపై పాక్ ప్రయోగిస్తున్న సీమాంతర ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశంపైన కూడా ప్రభావం చూపిస్తోందని జైశంకర్ అన్నారు. దీని ఫలితమే పాక్ లో కనీవినీ ఎరగని ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. రాజకీయాలతో మతోన్మాదాన్ని ప్రేరిపిస్తున్న ఆ దేశంలో తీవ్రవాదం, దాని ఎగుమతులలోనే జీడీపీని కొలవాలని అన్నారు.

## అన్యమతస్తుడైన ఏపీ గవర్నర్ తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చారా ..

అమరావతి: తెలంగాణకు చెందిన బీజేపీ నాయకురాలిపై ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ నుండి ఒకామె భజన చేసుకుంటూ తిరుమలకు వచ్చిందని, ఇది దిక్కుమాలిన తనమని దుయ్యబట్టారు. ఆమె ఆసుపత్రిలో భజన చేసుకోవాలని హితవు పలికారు. బిల్లుల పేరుతో ఆసుపత్రిలో దోచుకుంటూ రైలులో భజన చేసుకుంటూ వచ్చిందని, ఆమె ఆసుపత్రిలో హిందువులకు రూపాయి తగ్గించిందా అంటూ మండిపడ్డారు. ఆమె ఆసుపత్రి బాగోతాలు తెలియవా అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్ పై నాని స్పందిస్తూ గతంలో మోదీతో పాటు ఏపీ గవర్నర్ సైతం తిరుమలకు వెళ్లారని, ఆయన డిక్లరేషన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. అన్యమతస్థుడిని డిక్లరేషన్ లేకుండా మోదీ ఎందుకు తీసుకువెళ్లారని బీజేపీ నేతలు ప్రశ్నించారా అని నిలదీశారు. హైందవ మతాన్ని, దేవుడిని నమ్మేవాడు బూట్లు వేసుకుని పూజలు చేస్తాడా అని ప్రశ్నించారు. బూట్లు వేసుకుని చంద్రబాబు పూజలు చేశారని, అందుకు సంబంధించి అనేక వీడియోలు, ఫోటోలు సాక్ష్యాలుగా ఉన్నాయన్నారు. అటువంటి ఆయనను గురించి పవన్ మెచ్చుకోలుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హిందూత్వంపై మాట్లాడే బాబు తన తల్లిదండ్రులు చనిపోతే తలవెంట్రుకలు ఎందుకు తీయించుకోలేదని నాని ప్రశ్నించారు. ఎవరు ఏమి పాటిస్తున్నారు.. వారు మాట్లాడుతున్న భాష ఏమిటి అంటూ నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వెంకన్నపై నమ్మకం లేకుండానే జగన్ మెట్లెక్కి నడుచుకుంటూ వెళ్లి దర్శనం చేసుకొని వచ్చారా అని అడిగారు.

## 1908లో నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ కూలగొడుతున్నడు.. హరీశ్‌రావు ఫైర్




హైదరాబాద్ : మూసీ, హైడ్రా బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని వేగవంతం చేసింది. హైదర్‌షాకోట్‌లో మూసీ బాధితుల ఇండ్లను పార్టీ నేతలు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులకు బీఆర్ఎస్ నేతలు ధైర్యం చెప్పారు. మీకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాధితులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 1908లో వరదలొచ్చిన నిజాం రాజు ఇండ్లు కూలగొట్టలే.. కానీ రేవంత్ నిజాం కంటే దారుణంగా వ్యవహరిస్తున్నాడు. బలిసినోళ్లకు ఒక న్యాయం.. పేదోడికి ఒక న్యాయమా..? మీకు ఇబ్బంది వస్తే.. తెలంగాణ భవన్‌కు రండి.. 24 గంటలు తలుపులు తెరిచే ఉంటాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్ధరాత్రి వచ్చినా.. మీకు ఆశ్రయమిస్తామని బాధితులకు హరీశ్‌రావు భరోసానిచ్చారు. అత్యవసరమైతే ఫోన్ చేయండి.. పదిహేను నిమిషాల్లో మీ ముందుంటాం.. రేవంత్‌రెడ్డి బయటకొచ్చి బాధితులకు భరోసా ఇవ్వు.. మౌనం వీడి మూసీ సుందరీకరణ మానుకో. స్కూళ్లలో, హాస్టల్స్‌లో టాయిలెట్స్ లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతుండ్రు. నీ దగ్గర పైసలు ఎక్కువుంటే ముందు వాటిని నిర్మించండని హరీశ్‌రావు సూచించారు. గాంధీ ఆస్పత్రిలో మందులు లేవు.. ముందు అవి కొని, పేదలకు మెరుగైన వైద్యం అందించండని రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. రేవంత్.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల ఉసురు పోసుకోకు. మొద్దు నిద్ర పోతున్న రేవంత్ రెడ్డిని తట్టి లేపేందుకే మేమంతా మీ ముందుకొచ్చినం. ఆపదొస్తే ఫోన్ చేయండి.. అర్ధగంటలో మీ ముందుంటా అని హరీశ్‌రావు పేర్కొన్నారు

# ఏపీలో లడ్డూ.. తెలంగాణలో హైడ్రా.. రచ్చరచ్చ

మొదటి పేజి తరువాయి




ఎద్ద పెద్ద టాస్కులే ఎదురయ్యాయి. ఇటీవల రెండు రాష్ట్రాలనూ పెద్ద ఎత్తున పడిన వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. వాటి బారి నుంచి కాస్త కోలుకున్నాయో లేదో ఇప్పుడు రెండు ప్రభుత్వాలు కూడా పెద్ద పరీక్షను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల లడ్డూ వివాదం.. తెలంగాణలో హైడ్రా ఇష్యూ.. రచ్చ రేపాయి. ఏపీలో గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం కొనసాగింది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు ఆయనకు తోచిన విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అందులోనూ.. తిరుమల కూడా ఆ సమయంలో చర్చకు దారితీసింది. కొండ మీద అన్యమత ప్రచారం చేస్తున్నారని, టీటీడీ బోర్డులోనూ అన్యమతస్తులను నియమించారంటూ చాలా వరకూ విమర్శలు వచ్చాయి. అలాగే జగన్ హయాంలో కావాలనే హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయనే అపవాదు కూడా ఉంది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నోరకాల ఆరోపణలు చేసింది. తిరుమలపై జరుగుతున్న అన్యమత ప్రచారంపై గళమెత్తారు. ఇదిలా ఉండగా.. ఐదేళ్ల తరువాత చంద్రబాబు మరోసారి అధికారం చేపట్టారు. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల లడ్డూ వివాదం రాజుకుంది. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించారని పెద్ద ఎత్తున దుమారం రేపింది. వైసీపీ ప్రభుత్వం హయాంలోనే లడ్డూ తయారీలో ఈ నెయ్యిని వినియోగించారని టీడీపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఇప్పటికే పలు శాంపిల్స్ టెస్టుల కోసం పంపించగా ప్రాథమికంగానూ నిర్ధారణ అయినట్లు చెప్తోంది. దాంతో అప్పటి నుంచి రాష్ట్రంలో రాజకీయంగా సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీసింది. తమ హయాంలో తీసుకున్న నెయ్యి కాదని వైసీపీ చెబుతుండగా.. దొంగ టెస్టులు, దొంగ ల్యాబ్ రిపోర్టులతో టీడీపీ నాటకాలాడుతోందని ఆరోపిస్తోంది. అవసరమైతే ఎలాంటి విచారణకైనా సిద్ధమంటూ చెప్పుకొచ్చారు. అటు ఈ వివాదాన్ని చంద్రబాబు చాలా వరకు సీరియస్ తీసుకున్నారు. తిరుమలను అపవిత్రం చేశారంటూ భగ్గుమన్నారు. ఎంతో దైవంగా కొలిచే తిరుమల శ్రీవారిని అపవిత్రం చేశారంటూ ఆరోపించారు. దోషులను వదిలబోమన్నారు. అందులోభాగంగా విచారణ నిమిత్తం సిట్‌ను కూడా ఏర్పాటు చేశారు. నిన్నటి నుంచి ఈ వివాదంపై సిట్ విచారణ కొనసాగుతోంది.మరోవైపు.. ఈ వివాదం ఇరు పార్టీల మధ్య వివాదం రేపడమే కాకుండా.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు, శ్రీవారి అభిమానులు కలత చెందారు. అలాగే.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చాలా వరకు నిరసనలు కొనసాగాయి. ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాదు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టి ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమం చేపట్టారు. ఇటు తెలంగాణలోనూ పలు చోట్ల శుద్ధి కార్యక్రమాలు సాగాయి. దేవుడా క్షమించు.. అంటూ పూజలు జరిగాయి. అయితే.. లడ్డూలో వాడిని నెయ్యి ఎవరి హయాంలో తీసుకొచ్చారు..? ఎవరు కొనుగోలు చేశారు..? ఎవరి వల్ల లడ్డూలో వాడాల్సి వచ్చింది...? అనేది పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం ఈ వివాదం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఇక.. తెలంగాణకు వచ్చేసరికి ప్రస్తుతం హైడ్రా హవా నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ హైదరాబాద్. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన ఈ మహానగరం ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు వణికిపోతోంది. ఇందుకు కారణాలూ లేకపోలేదు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాలు చేసి అక్రమ కట్టడాలు కట్టడం వల్ల ఈ దుస్థితి నెలకొందనేది అందరికీ తెలిసిందే. అయితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కట్టడాలను ప్రోత్సహించిందని, దాంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. నగర వరదల బారిన పడి ఇబ్బందులు పడడానికి ప్రధాన కారణం ఈ కబ్జాలేనని పది నెలల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి భావించారు. దాంతో ఈ అక్రమ కట్టడాలను ఉపేక్షించొద్దు అంటూ నిర్ణయించారు. ఆ వెంటనే కేబినెట్‌లో చర్చించి హైడ్రా వ్యవస్థకు రూపకల్పన చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడడమే లక్ష్యంగా.. అక్రమ కట్టడాలను నేలకూల్చడమే టార్గెట్‌తో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేసేందుకు ఏర్పాటైన హైడ్రాకు.. కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. దాంతో ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు హైడ్రా రెండు నెలలుగా తన కార్యకలాపాలు కొనసాగిస్తూ వస్తోంది. ముందుగా హైదరాబాద్ నగరం వరకే దాని పరిధిగా అనుకున్నప్పటికీ.. తరువాతి వచ్చిన డిమాండ్ లేదా చెరువుల కాపాడే నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు కూడా విస్తరించారు. ఒక్కరితో మొదలైన హైడ్రాకు ఇప్పుడు పదుల సంఖ్యలో తోడయ్యారు. రెవెన్యూ, పోలీస్ తదితర డిపార్టుమెంట్ల నుంచి పదుల సంఖ్యలో సిబ్బందిని కేటాయించారు. అలాగే.. ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కూడా నియమింబోతున్నారు. దాంతో హైడ్రా మరింత స్ట్రాంగ్ అయింది. అలాగే.. ఇటీవల జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ విభాగాల నుంచి పలు అధికారాలను హైడ్రాకు బదలాయిస్తూ కేబినెట్‌లో నిర్ణయించారు. దాంతో హైడ్రాకే సర్వాధికారాలు కట్టబెట్టారు. దీంతో హైడ్రా మరింత దూకుడుగా సాగుతోంది. ఇప్పటివరకూ హైడ్రా ఆధ్వర్యంలో వందల సంఖ్యలో ఇళ్లను నేలమట్టం చేశారు. అక్రమ కట్టడాలను కూల్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వాటిని కూల్చుతూ ప్రభుత్వ ఆస్తులను రికవరీ చేసింది. అందులో భాగంగా సినీనటుడు నాగార్జునకు చెందిన 'ఎన్' కన్వెన్షన్‌ను సైతం కూల్చి సంచలనం రేపింది. అంటే.. హైడ్రాకు పేద, పెద్ద అనే తేడా లేదని రుజువు చేసింది. హైడ్రా విషయమై ఇప్పుడు రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. అక్రమ కట్టడాలను కూల్చివేయడం మంచిదే అయినప్పటికీ.. పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదని బీజేపీ, బీఆర్ఎస్ పక్షాలు వార్నింగ్ ఇస్తున్నాయి. మూసీ నదిని ప్రక్షాళన చేసే క్రమంలో దాని చుట్టుపక్కల ఉన్న కట్టడాలను నేలకూల్చేందుకు ప్రభు త్వం నిర్ణయించింది. మూసీ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చేందుకు సిద్ధపడింది. దాంతో ఇప్పుడు బాధితుల నుంచి ఒక్కసారిగా నిరసనలు భగ్గుమంటున్నాయి. వారికి పార్టీలు కూడా మద్దతుగా నిలుస్తున్నాయి. బాధితులంతా కలిసి తెలంగాణ భవన్‌కు వెళ్లడంతో ఈ రచ్చ మరింత పీక్స్‌కు చేరింది. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అటు బీజేపీ నేతలు కూడా ఈ అంశంపై స్పందించారు. పేదల ఇళ్లను కూల్చడమే అభివృద్ధా అంటూ నిలదీశారు. అయితే.. మూసీ బాధితుల కోసం 15వేల డబుల్ బెడ్‌రూంలను రెడీ చేశామని, భూచట్టం ప్రకారం పరిహారం సైతం ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంత మంది బాధితులు మాత్రం ససేమిరా అం టున్నారు. దాంతో వారి నిరసనలతో హైడ్రా కూడా కాస్త వెనక్కి తగ్గింది. నిన్నటి నుంచి అక్కడ కూల్చివేతలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ తాత్కాలికంగా వాయిదా వేసు కుంది. మొత్తానికి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు హైడ్రా వివాదం చర్చకు దారితీసింది. ఇరు రాష్ట్రాల్లోనూ రాజకీయాలు ఈ రెండు అంశాలపైనే తిరుగుతున్నట్లు చెప్పొచు.

## దేవుడిపై ఒట్లు వేసి ఇప్పుడు సప్పుడు జేస్తలే.. రుణమాఫీపై ఈటల రాజేందర్ విమర్శలు



హైదరాబాద్ : ఎన్నికలకు ముందు రైతులకు రుణమాఫీ చేస్తామని దేవుళ్లపై ఒట్లు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయమంటే పిల్లి గంతులు వేస్తూ దిక్కులు చూస్తున్నారే తప్ప చప్పుడు చేయడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డితో సహా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే 6 గ్యారంటీలు ఇచ్చారని, ఇంకా ఒక అడుగు ముందుకు వేసి రుణాలు లేని రైతులు వెంటనే బ్యాంకుకు వెళ్లి రుణం తీసుకోవాలని, ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తానని చెప్పారన్నారు. హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వరకు రుణమాఫీ చేయలేదన్నారు. రైతులకిచ్చిన హామీలను నెరవేర్చేలా.. ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 11 గంటల వరకు 24 గంటలపాటు ఇందిరాపార్క్ దగ్గర రైతు దీక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ధర్నాలో పెద్ద ఎత్తున రైతులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులందరూ పాల్గొంటారని వెల్లడించారు.

నమ్మకం పోతుందని మొదలు పెట్టి..

రేవంత్ రెడ్డి అబద్ధాలే జీవితంగా బ్రతుకుతున్నారని ఈటల విమర్శించారు. రైతన్నలకు నష్టం చేస్తే మంచిది కాదనే సోయి రేవంత్ రెడ్డికి లేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఇవి అమలు చేసే విధంగా కనిపించడం లేదన్నారు.ప్రభుత్వం మెడలు వంచడానికి మీ పక్షాన మేము చేస్తున్న దీక్షకు తరలిరావాలని రైతులకు పిలుపునిచ్చారు. ఘట్ కేసరిలో 1206 మంది రైతులు రుణం తీసుకుంటే ఇంకా 1006 మందికి రుణమాఫీ కాలేదు. పూడూరు సొసైటీలో కూడా రుణమాఫీ కాలేదన్నారు. రుణమాఫీ విషయంలో ప్రజల్లో నమ్మకం పోతుందన్న క్రమంలో మిగతా అన్ని కార్యక్రమాల నిధులు ఆపి రైతు రుణమాఫీ మొదలుపెట్టారని అందులోనూ రకరకాల నిబంధనలతో దాన్ని తగ్గించే ప్రయత్నం చేయబోతే రైతుల ఆగ్రహానికి తోక ముడిచి అందరికీ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం 17వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని ఒక ప్రకటన చేశారు తప్ప ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయిందనేది అధికారుల దగ్గర కూడా లెక్కలేదన్నారు. రుణమాఫీ జరగలేదని మేడ్చల్లో ఎంపీడీవో ఆఫీసులో ఒక రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. రైతులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులందరూ కలిసి ఇందిరాపార్క్ దగ్గర దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## లంచాలకు తావు లేకుండా బదిలీలు

మొదటి పేజి తరువాయి




కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు దాటిన సందర్భంగా పవన్ కల్యాణ్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రయోజనం, అభివృద్ధే లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వ పాలన జరుగు తోందని చెప్పారు. తాను చేపట్టిన శాఖల్లో పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నానని తెలిపారు. సీఎం చంద్రబాబు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం లేకుండా ప్రజలకు మేలు చేసేలా పని చేస్తుందని చెప్పారన్నారు. అందుకు అనుగుణంగా బదిలీల్లో అదికారుల ప్రతిభ, సమర్థత, నిబంధనలు కొలమానాలుగా తీసుకున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, సహచర మంత్రుల నుండి వచ్చిన సిఫార్సులు కూడా నిర్దేశించుకున్న కొలమానాలకు అనుగుణంగా ఉంటేనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపానన్నారు. ఏ దశలోనూ బదిలీల సిఫార్సుల్లో ఆర్థిక లావాదేవీలు లేకుండా చూసుకున్నామని తెలిపారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులకు మాత్రమే డ్వామా పీడీ, ఏపీడీ, జడ్పీ సీఈవో పోస్టులు ఇవ్వాలని నిర్ణయిం తీసుకున్నామని పేర్కొన్నారు. రాయలసీమలోని ఓ జిల్లాలో ఒక అధికారి చేరి రెండు దశాబ్దాలు దాటినా జిల్లా స్థాయి పోస్టు చేయలేదని తన దృష్టికి రాగా ఆయనకు తగిన పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆరోపణలు ఉన్న అధికారులకు కీలక పోస్టులు ఇవ్వలేదని పవన్ కల్యాణ్ తెలిపారు.

## సునీతా విలియమ్స్‌ను తీసుకొచ్చేందుకు ఐఎస్ఎస్‌కు బయలుదేరిన నాసా-స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్

మొదటి పేజి తరువాయి



నాసా-స్పేస్ఎక్స్ మిషన్ బయలుదేరింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కు చెందిన క్రూ-9 వ్యోమగాములు నిక్‌హాగ్ (కమాండర్), రోస్‌కోమోస్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ (మిషన్ స్పెషలిస్ట్)లతో ఆదివారం ఐఎస్ఎస్‌కు బయలుదేరింది. ఫ్లోరిడాలోని కేప్‌కెనావెరల్ నుంచి నింగికి ఎగసిన స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ఆ తర్వాత విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ దారిలో ఉందని, ఐదు నెలల సైన్స్ మిషన్ కోసం వెళ్లిన కొత్త వ్యోమగాములు ఆదివారం ఆర్బిటింగ్ ల్యాబ్‌కు చేరుకున్నారని ఎక్స్ ద్వారా నాసా వెల్లడించింది. భారతీయ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఐఎస్ఎస్‌తో స్పేస్‌క్రాఫ్ట్ డాకింగ్ అవుతుంది. సునీతా విలియమ్స్, బారీ విల్‌మోర్ ఇందులోనే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత్ చేరుకుంటారు. నిజానికి ఈ మిషన్ ప్రయోగం గురువారమే చేపట్టాల్సి ఉండగా అమెరికాలో బీభత్సం సృష్టిస్తున్న తుపాను కారణంగా వాయిదా పడింది. సునీతా విలియమ్స్, విల్‌మోర్ ఇద్దరూ కేవలం ఎనిమిది రోజుల కోసమే ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అయితే, వారిని తీసుకెళ్లిన బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపాల కారణంగా, మానవ ప్రయాణానికి అనుకూలంగా లేకపోవడంతో వారిని అక్కడే వదిలేసి వెనక్కి వచ్చింది. దీంతో జూన్ 5 నుంచి వారు అక్కడే గడుపుతున్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకుగాను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఎంఈఐఎల్ (మెయిల్) ఫౌండేషన్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పింక్ పవర్ రన్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ పింక్ రన్ ను ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించగా బహుమతులను సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలమని, సమాజ శ్రేయస్సుకు అదే పునాది అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని ఆసుపత్రులు నిర్మిస్తామని, సంబంధిత వ్యవస్థలను బలోపేతం చేస్తామని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించేందుకు పింక్ రన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను సీఎం అభినందించారు. పక్షి ఆకృతిలో అతిపెద్ద మానవహారంగా ఏర్పడిన వాలంటీర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, పలువురు వైద్యులు, సుధా రెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

జెండాఊపి రన్ ప్రారంభించిన మంత్రి దామోదర

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన పింక్ రన్ ను ఉదయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. ఒకేసారి 3కె, 5కె, 10 కె రన్ నిర్వహించారు. ఈ రన్ లో 5 వేల మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియం నుండి విప్రో సర్కిల్, టీఎన్జీఓ కాలనీ మీదుగా రన్ కొనసాగింది. పింక్ మారథాన్ లో ఇంత పెద్ద మొత్తంలో రన్నర్స్ పాల్గొనడం వరల్డ్ రికార్డు అని నిర్వాహకులు తెలిపారు. ఈ మారథాన్ లో పాల్గొన్న వారికి న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ చేశారు.

## 10 రోజుల్లో మీరే చూస్తారు: శరద్ పవార్

మొదటి పేజి తరువాయి



వస్తామనే ధీమాను మహావికాస్ అఘాడీ కూటమి వ్యక్తపరుస్తోంది. మరోసారి తామే అధికారం చేపడతామని బీజేపీ-ఏక్‌నాథ్ షిండే వర్గాలు నమ్మకంగా చెబుతున్నాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించకపోయి నప్పటికీ ప్రచారాన్ని మాత్రం ముమ్మరం చేశాయి. ఈ తరుణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ కీలక ప్రకటన చేశారు. రానున్న పది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కూటమి సీట్ల పంపకాన్ని పూర్తిచేస్తుందన్నారు.

గెలుపు మాత్రమే ప్రామాణికం

బారామతిలో ఆయన పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారాన్ని సాధించాలంటే ప్రతిపక్ష కూటమి బలంగా, ఐకమత్యంగా ఉండాలన్నారు. ఎన్సీపీకి చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. వారు రానున్న ఎన్నికల్లో గెలవరని స్పష్టం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 స్థానాలున్నాయి. అధికారాన్ని సాధించాలంటే 145 సీట్లు సాధించాల్సి ఉంటుంది. అభ్యర్థులను ఎంపిక చేయడంలో వారికున్న గెలుపు అవకాశాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటామని, వేరే ఏ ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోబోమని తేల్చిచెప్పారు.

ఎవరైతే బాగుంటుంది

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ, ఉద్ధవ్ థాక్రే శివసేన కలిసి మహావికాస్ అఘాడీగా ఏర్పడ్డాయి. కూటమి అధికారంలోకి రావాలంటే ప్రతి పార్టీకి చెందిన కార్యకర్త నిబద్ధతగా పనిచేయాలని, తమ పార్టీ పోటీలో లేనిచోట ఇతర పార్టీలకు మద్దతివ్వాలన్నారు. స్థానికంగా ప్రజల అభిప్రాయాలు ఎలా ఉన్నాయనే విషయం తెలుసుకునేందుకు ప్రతి తాలూకాలో సర్వేలు నిర్వహిస్తున్నట్లు శరద్ పవార్ వెల్లడించారు. అభ్యర్థులు ఎవరైతే గెలవగలుగుతారు అనే అంశంపై ఆయన కార్యకర్తల అభిప్రాయాన్ని సేకరించారు. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ప్రదర్శించిన పనితీరునే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రదర్శించాలని కార్యకర్తలకు శరద్ పవార్ సూచించారు.

# రాజవొమ్మంగి పంచాయితీకి వైకాపా పార్టీ ఇంచార్జీగా కనిగిరి దుర్గా ప్రసాద్

## నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన వైకాపా శ్రేణులు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి పంచాయతీ వైకాపా పార్టీ ఇంచార్జీ గా కనిగిరి దుర్గా ప్రసాద్ ను నియమిస్తున్నట్లు మండల వైకాపా కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా పంచాయతీ వైకాపా శ్రేణులు మాట్లాడుతూ పంచాయతీ ఇంచార్జీ గా కనిగిరి దుర్గా ప్రసాద్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు

# మౌంటైనర్ ఎల్లకొండ తిరుపతిరెడ్డిని అభినందించిన..!!

## చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన బీమ్ భరత్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం ఎవరెస్టు శిఖరం అధిరోహించిన ఎల్లకొండ తిరుపతిరెడ్డి కీ మౌంటైనర్ సర్టిఫికెట్ వచ్చిన సందర్భంగా అభినందించారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో తిరుపతి రెడ్డికి ఎలాంటి న్యాయం జరగలేదని ప్రజాపాలనా ప్రభుత్వం లో తిరుపతి రెడ్డిని ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ,చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయికుమార్, అంజి అంజి యాదవ్, గొల్లగూడ ఆంజనేయులు, బాకారం మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ హెల్త్ క్యాంపు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని దోనెలపాలెం గ్రామంలో డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 31 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో నాగార్జున మాట్లాడుతూ చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సుష్మా,హెల్త్ అసిస్టెంట్ రామిరెడ్డి,ఏఎన్ఎం కృష్ణ వేణి,104డిఇఓ శ్రీనివాస్, ఫైలెట్ శివ కనకరాజు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి రెడ్ రన్(మారథాన్) 5కేఎం పోటీలు




బాపట్ల సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రాష్ట్ర స్థాయి రెడ్ రన్(మారథాన్) 5కేఎం పోటీలలో బాపట్ల జిల్లా చీరాల వై.ఎ ఉమెన్స్ కాలేజ్ కి చెందిన వి.చెన్ననీలకు ద్వితీయ స్థాన మరియు రమ్య జోయ్ లకు తృతీయ స్థానం . ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వం తరపున ,వైద్యారోగ్యశాఖలో విభాగమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఎయిడ్స్ పై యువతి ,యువకులలో అవగానకొరకు రాష్ట్ర స్థాయి రెడ్ రన్ (మారథాన్) 5కేఎం పోటీలను మంగళవారం (18.9.24)నాడు విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్ లో నిర్వహించడం జరిగింది.ఈ నిర్వహించిన మారథాన్ పోటీలలో రాష్టం లోని 26 జిల్లాల నుంచి ఔస్తాహికులు (యువతి మరియు యువకులు) పోల్గొనడం జరిగింది. ఈ మారథాన్ పోటీలలో బాపట్ల జిల్లానుంచి డి.ఎస్ .ఎమ్ సుబ్బరాజు(డిఆర్.ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ,బాపట్ల) ఎ.కోటేశ్వర్రావు(గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్-రేపల్లె),ఎన్ రమ్యాజాయ్ మరియు వి.చెన్ననీల(వైఎ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్-చీరాల) నుంచి పోల్గొనడం జరిగింది.వీరికి డిఆర్.ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ,బాపట్ల కి చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఫణేంద్ర మార్గదర్శకులుగా వ్యవహరించినారు. ఈ మారథాన్ పోటీలలో బాపట్ల జిల్లా చీరాలలోని వై.ఎ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కి చెందిన వి.చెన్ననీలకు మహిళా విభాగం లో రాష్ట స్థాయిలో ద్వితీయ స్థానం మరియు ఎన్.రమ్య జోయ్ కు తృతీయ స్థానం పొందినారు.వీరిని అభినదిస్తూ వారికి ప్రోసకంగా నగదు బహుమతి పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. త్వరలో వీరివురు జాతీయ కాంపిటీషన్స్ లో పాల్గొంటారని ఏపీ శాక్స్ అధికారులు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి మారథాన్ (5కేఎం) లో ద్వితీయ మరియు తృతీయ స్థానం పొందిన వి.చెన్ననీల,రమ్యాజోయ్ లను బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ అయిన శ్రీ జె.వెంకట మురళి ,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎస్ .విజయమ్మ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానిభాష మరియు వైఎ చీరాల ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ నీలకుమారి ఎంఎస్ ఆర్ అకాడమీ కోచ్ వేణు యాజమాన్యం అభినందించడం జరిగింది.

# ఎం.ఎ నగర్ లో నీటి వృధాను అరికట్టే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ.




రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :శేరిలింగంపల్లి ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో వాటర్ ఎయిడ్ ఇండియా కమ్యూనిటీ ఫేసిలటర్ దేవదాస్ మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టి, లీకేజీల గుర్తించి సత్వరం వాటి మరమ్మత్తులు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం గురించి వివరిస్తూ ఎం.ఎ నగర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాలరవికుమార్, సురేష్ యాదవ్, కడుకుంట్ల రాంబాబు, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, అనిల్ రెడ్డిల బృందం స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కాలనీలో వీధి వీధి తిరుగుతూ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేస్తూ కాలనీ కలియ తిరిగారు. నీటి విలువ గురించి తెలియపర్చుతూ నీటి వృధాను అరికట్టాలని, ప్రతీ ఇంట్లో నీటి నిలువ ట్యాంకులు నిండితే వెంటనే నల్ల కట్టేసి ఇతరుల అవసరాల కోసం వారికి ఆ నీరు ఉపయోగ పడుతుంది అని వృథాగా రోడ్ల పైకి, డ్రైనేజ్ లో కి వదలవద్దు అని తెలియ జేశారు. హైటెక్ జోన్ లో నీటి ఇబ్బందులు రాకుండా ప్రతీ గృహ నిర్మాణ దారుడు ఇంకుడు గుంతలు విధి గా ఏర్పాటు చేసుకోవాలి అని, అలాగే లీకేజీ లాంటివి ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసుకోవాలని మానవుని దైనందిన జీవితంలో నీటి యొక్క అవసరత, దాని పొదుపు గా వాడుకోవాలిసిన ఆవశ్యకతను బండి రామకృష్ణ గౌడ్, కడుకుంట్ల రాంబాబు లు వివరిస్తూ భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగితే అవి మనకు ఉపయోగ పడతాయి కాబట్టి దీనిపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. లేదంటే పొరుగు రాష్ట్ర మైన కర్ణాటక నీటి కష్టాలు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, మధు, శ్రీకాంత్, సత్య రాజ్, నాగేష్, హీరా వర్ధన్, సుమన్ లతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు..

# బాలికల పాఠశాలలో అభివృద్ధి పనులు



నార్పల సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్కూల్ కమిటీ చైర్మన్ ప్రకాష్ నాయుడు అభివృద్ధి పనులు నిర్వహించారు. పాఠశాల సమీపంలోని ముళ్లపొదలను తొలగించి, పాఠశాల మైదానంలో మట్టి తోలి మైదానాన్ని చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలకు సంబంధించి మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తామని స్కూల్ కమిటీ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్రకాష్ నాయుడు, మహేష్ నాయుడు, శివ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చౌక్ లో జరిగిన 24 ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో తెలంగాణ శాసన సభా పక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చినటువంటి రైతు రుణ మాఫీ పైన 24 గంటల ధర్నాలో పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి అరుణమ్మ , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ గారు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి కోస్గి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ఎంపి అరుణమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు, 66 పథకాలు ఇస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,10 నెలలైనా ఒక్క గ్యారంటీ కానీ ఒక్క పథకం కానీ పూర్తిగా అమలుచేయలేదని ఆరోపించారు, రైతులకు ఇస్తామన్న 2 లక్షల రూపాయల రుణమాఫీ ఇంతవరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.రైతు భరోసా 15,000/- ఏమైందని,కౌలు రైతుల కిస్తామన్నా 12,000/-ఎవరికైనా ఇచ్చారా,కల్యాణ లక్ష్మి తొలం బంగారం ఎవరికన్నా ఇచ్చారా,4000/- రూపాయల పెన్షన్ ఎందికివ్వలేదు అని దుయ్యబట్టారు,మీరిచ్చినటువంటి హామీలను అమలుపర్చేంత వరకు మిమ్మల్ని నిద్రపోనివ్వమని, రాబోయే రోజులల్లో నియోజక వర్గాల, మండలాల వారీగా ధర్నాలు చేసి రైతులపక్షనా పోరాటాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాజవొమ్మంగిలో భారీ అన్నసమారాధన



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ ఉత్సవాలు,నిమజ్జం సందర్భంగా సోమవారం ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దాతలు ధన,వస్తు రూపేణా సహాయ సహకారాలతో ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు,కనిగిరి దుర్గా ప్రసాద్,ముప్పన మోహన్,జెట్టి మధు శేఖర్,అద్దేపల్లి శివ,బివిఎస్ఎన్ గుప్తా,గండేపల్లి రాంబాబు,చెక్కా లోవరాజు,సుంకర ప్రసాద్,అనపర్తి వీర నాగేశ్వరరావు, బంటుపల్లి చంద్రరావు,సింగిరెడ్ల వీరబాబు, నాగులాపల్లి శివాజీ,నాగులాపల్లి రాంబాబు,స్థానిక భక్తులు,కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతి నిధులు, మహిళలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

## ఫిర్యాదీదారులతో ముఖాముఖి ఎస్పీ



బాపట్ల సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఎస్పీ నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 46 వినతులు ఫిర్యాదీదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదుదారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్6 తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబందిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ స్టేషన్లు/కార్యాలయాలకు వచ్చే పిర్యాదుదారులతో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో మొత్తం 46 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీచైతన్య కళాశాలలో స్వచ్ఛభారత్




చొప్పదండి,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :స్వచ్ఛతా హి సేవా 2024లో భాగంగా నెహ్రూ యువకేంద్ర,నవతర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. అనంతరం నవతరం యూత్ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్ మాట్లాడుతూ....స్వచ్ఛత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మన ఇంటిని ఏ విధంగా అయితే పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచే వైపు ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి పనిచేయాలని ప్రతి సంవత్సరంలో 100 గంటలు ప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేయాలని తెలియజేస్తూ, విద్యార్థులు మరియు యువతి యువకుల్లో స్ఫూర్తిని నింపేందుకు విద్యార్థులు,యువకులతో కలిసి కళాశాల ప్రాంగణంలో శ్రమదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

# బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు 1వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ పథకాలకు మరియు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న విధివిధానాలకు ఆకర్షితులై నేడు బిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త పాత కలయికలతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీకి మంచి గుర్తింపు తీసుకొచ్చి అలాగే పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పని చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించడం జరిగింది. పార్టీలో చేరిన వారు మాజీ కూడా డైరెక్టర్ నన్నబోయిన రమేష్ యాదవ్, మాజీ పాక్స్ డైరెక్టర్ నన్నబోయిన రవి యాదవ్, తాళ్లపల్లి ఎల్ల గౌడ్, గంద్రతి కుమారస్వామి, నన్నబోయిన నరేష్ యాదవ్, రాజు, శంకర్, దేవేందర్, వినయ్, విజయ్, మోహన్, రాజు, రమణ, రాజు, కరుణాకర్ తో పాటు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాజు, 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు,ప్యాక్స్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్, రవి యాదవ్, గంట రాజీరెడ్డి డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



బాపట్ల సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు స్మశాన భూములు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ ను అభ్యర్థించారు. 145 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిలో కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన భూములు కావాలంటూ ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ పోరంబోకు భూములను గుర్తించాలని, అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు. వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్టీలకు రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డు లేకుంటే వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి వెను వెంటనే ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు. నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే 41అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. నిర్లిప్తత వీడాలని ఆయన సూచించారు. అక్టోబర్ ఒకటో తేదీన మంగళవారం ఉదయం పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐదున్నర గంటలకే సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి...

-పదవి విరమణ పొందిన అధికారులను సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి......

-అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం.....

-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ,పదవీ విరమణ పొందిన ఎస్ఐ,ఎ ఆర్ఎస్ఐ లను సోమవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు పదవీ విరమణ పొందిన కె.పోచయ్య ఎస్ఐ, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ 1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది. ఎ ఆర్ ఎస్ఐ కె. శ్రీనివాసులు, సి ఎ అర్, రామగుండం ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి, పదవీ విరమణ



పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ , ఏఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త తండ్రి మృతికి సంతాపం తెలిపిన సి రాష్ట్ర అధికార ప్రతినిధి



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :అమరచింత పట్టణానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పోసిరి గారి విష్ణు తండ్రి పోసిరి గారి దశరథ్ అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. దశరథ్ కేంద్ర ప్రభుత్వ బీడీ కార్మిక ప్రభుత్వ ఆసుపత్రిలో అటెండర్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఇటీవల ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దశరథ్ మృతి సమాచారం తెలుసుకున్న తెలుసుకున్న టీపీసీసీ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మృతుని ఇంటికి వెళ్లి దశరథ్ పార్థివ దేహం పై పూలమాల ఉంచి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం దశరథ్ పాడే మోసి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి తిరుమలేష్, ప్రకాశం, శ్యాం కుమార్ ,హనుమంతు నాయక్, దాసు ,శ్రీధర్, సవరన్న పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది...

## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి ,మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, శ్రీనివాస్ లు సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, గౌస్ , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# దళితులకు అండగా ఉంటాం

-మాదిగ దండోరా జిల్లా నాయకులు వెంకటస్వామి

-దళిత బంధు రెండో విడత నాయకుడు రామంచ రాకేష్



హుజురాబాద్ నియోజకవర్గంసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి ఇల్లంతకుంట మండల కేంద్రంలో రెండో విడత దళిత బంధు రాణి బాధితులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని, ఈ విషయాన్ని మందకృష్ణ మాది దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో దాదాపు 2600 మందికి దళిత బంధు రెండో విడత అందకుండా చేసినటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పాదయాత్ర ద్వారా వారందరినీ వారి గ్రామాలలోని కలుస్తామని త్వరలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఒక నిర్ణయం తీసుకొని కార్యచరణ ప్రకటిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఇంజం వెంకటస్వామి మాదిగ పాల్గొని మాట్లాడారు ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచంద్రం మాదిగ తన పాట ద్వారా మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని వివరిస్తూ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల సాగర్ మాదిగ మాట్లాడుతూ బాధితులకు అండగా ఉండి దళిత బంధు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో రామంచ రాకేష్, మేకల యాదగిరి ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఇల్లంతకుంట,చంద్రన్న, పర్లపెల్లి తిరుపతి మండల అధ్యక్షుడు వీణవంక, మోతే మహేందర్, గుండ్ల గణపతి, నరేష్, సోషల్ మీడియా ఇంచార్జీ గుండ్ల నాని బాధితులు తదితరులు పాల్గొన

# ఇండ్లు లేని వారందరికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల హామీలను నెరవేర్చాలి...

-సిపిఎం నాయకుల డిమాండ్....



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : సీపీఎం భగత్ సింగ్ కాలనీ శాఖా, మహాసభ సందర్భంగా ఇండ్లు లేని వారందరికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల హామీలను నెరవేర్చాలనీ సీపీఎం నాయకుల డిమాండ్. భగత్ సింగ్ కాలనీ శాఖా మహాసభ ఎం.మహాలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ముందుగా సిపిఎం జెండాను వి .గీతాంజలి ఎగురవేయగా కార్యదర్శి సి.ఎచ్.పుష్ప, నాయకులు ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవల్లి ముత్యం రావు మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో ఇల్లు లేని నిరుపేదలు భూ పోరాటం నిర్వహించి,ఇల్లు నిర్మించుకున్నారు. అట్టి ఇండ్లకు పట్టాలు ఇస్తామని, రోడ్లు నీటి , విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, వాటిని అమలు చేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది, అలాగే ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభం కాలేదని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్లు, ఇచ్చి పట్టాలు ఇవ్వాలని రోడ్లు, మంచి నీటి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం శాఖా కార్యదర్శి గా సి.ఎచ్.పుష్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభలో ఎ.ముత్యంరావు , ఎం. రామాచారి, గీతాంజలి, ఎం .మహాలక్ష్మి, ఎం .సరిత, పి .సారమ్మ పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా చెన్నూర్ రూరల్ సీఐ ఆఫీస్, కోటపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ సబ్ డివిజన్ చెన్నూరు రూరల్ సీఐ ఆఫీస్ , కోటపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ కి వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి , అనంతరం కోటపల్లి పోలీస్ స్టేషన్, చెన్నూర్ రూరల్ సీఐ ఆఫీస్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి సరిహద్దు, ప్రాణహిత సరిహద్దు గ్రామాలు, ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి, ఈ ప్రాంతం నుండి మావోయిస్టు పార్టీ లో ఉన్నారు అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీ లు, నాఖ బందీలు, ఏరియా డామినేషన్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలి, నిరుద్యోగ యువత శిక్షణ లు ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, జాబ్ మేళాలు, మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలి అని తెలిపారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి రోజు పోస్ట్ ప్రొడక్షన్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది గ్రామాలలోని యువత కు మార్గం దర్శకంగా ఉండి, వారిని ఉద్యోగం ప్రయత్నాలకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తూ వారిని చెడు మార్గాల వైపు, చెడు అలవాట్లకు బానిసలుగా గా మారకుండా వారి భవిష్యత్తు కు దిశ నిర్దేశం చేయాలి అన్నారు. పోలీస్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలతో ఎక్కువగా కలుస్తూ మాట్లాడడం, సమస్య లు తెలుసుకోవడం జరుగుతుంది కావున సిబ్బంది ప్రవర్తన, పని తీరు పై పోలీస్ శాఖ పై నమ్మకం, భరోసా పేరు, ప్రతిష్ట ఎక్కువ ఆధారపడి ఉంటుందని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే వారితో మర్యాదగా మెలాగలన్నారు . ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, యువత తో మంచి



సత్సంబంధాలు కలిగి ఉండి, సమాచార వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోని తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కి సమస్య లతో వచ్చే మానవత్వం, సానుభూతి తో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ, నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు అలాగే రోజు వారి వాహన తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి వారిని బైండోవర్ చేయాలన్నారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉంది మెరుగైన సేవలు అందించాలన్నారు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని. పోలీస్ అధికారులకు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎస్ఐ, సీఐ లకు తెలియదు చేయాలనీ లేదా సీపీ కి కూడా చెప్పా వచ్చు అని తెలిపారు. విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ , పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా -2024 లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో " వేస్ట్ టు ఆర్ట్ " వస్తువుల ప్రదర్శన....



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో " వేస్ట్ టు ఆర్ట్ " వస్తువుల ప్రదర్శన , మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చెడిపోయిన వస్తువులను వృధాగా పార వేయకుండా సృజనాత్మకతతో ఆలోచించి ,పనికివచ్చే ఇతర వస్తువులలాగా కళాత్మకంగా రూపొందించవచ్చని గతంలో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించగా ,ప్రభావితులైన కొందరు మహిళలు తయారు చేసుకువచ్చిన వాటితో నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. అలాగే గౌతమి నగర్ లోని డ్రై రీసోర్స్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం, గంజాయి రవాణా, కల్తీ కల్లుపై ఉక్కుపాదం

-మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

-మోర్తాడ్, భీంగల్, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ల నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు



నిజామాబాద్, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్, భీమ్గల్, ఆర్మూర్ లలో నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భవనాలను జిల్లా ఇంచార్జి మంత్రి అయిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఎక్సైజ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మంత్రి జూపల్లికి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గడిచిన ఐదేళ్ల వ్యవధిలో ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంతమందికి శిక్షలు ఖరారయ్యాయి, స్థానికంగా గంజాయి సాగు జరుగుతోందా, మాదకద్రవ్యాల రవాణా తదితర అంశాల గురించి ఎక్సైజ్ అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి పల్లెలో గంజాయి, ఆల్ప్రాజోలం, గుడుంబా వంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల ఆనవాళ్లు లేకుండా ఉక్కుపాదం మోపాలని మంత్రి ఆదేశించారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ మద్యం, గంజాయి రవాణా, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటి తనిఖీ కోసం హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందాలను పంపిస్తామని మంత్రి



వెల్లడించారు. ప్రత్యేక బృందాల తనిఖీల్లో ఎక్కడైన గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు పట్టుబడితే, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అక్రమ మద్యం, గంజాయి నియంత్రణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రజలు మద్యానికి బానిసై వేలాది కుటుంబాలు ఆగమైనాయని మంత్రి జూపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార మద్యం షాపులను ప్రోత్సహించారని, వేలాదిగా బెల్టు షాపులు వెలిశాయని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తమ ప్రభుత్వం అక్రమ మద్యం, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో పకడ్బందీగా అక్రమ మద్యం, గంజాయి రవాణాను అరికట్టారని ఎక్సైజ్ అధికారుల పనితీరును మంత్రి అభినందించారు. మంత్రి వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ముత్యాల సునీల్ రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆకాశ్ పబ్లిక్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



చొప్పదండి, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :చొప్పదండి పట్టణ కేంద్రంలోని ఆకాశ్ పబ్లిక్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.ఇ కార్యక్రమం లో బాగంగా కరస్పాండెంట్ స్వప్న మాట్లడుతు....మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతిక అని పిల్లలకు తెలియజేసారు. పిల్లలు కొత్త బట్టలను ధరించి,చక్కటి అలంకరణలతో సాంప్రదాయబద్ధమైన పాటలను పాడుతూ బతుకమ్మ ఆటను ఆడి అందరినీ అలరింపజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం సంజీవ్, మహేందర్, నవీన్,ఉపాధ్యయ బృందం పిల్లల,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ పోటీల్లో మస్తీపురం విద్యార్థుల ప్రతిభ



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో మస్తీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచా. 2022- 23 సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు లావణ్యబీ హారికబీ చందు లను ఎంఈఓ భాస్కర్ సింగ్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు మైక్రోస్కోప్ కిట్టును అందజేశారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరిచేందుకు కృషి చేసిన హెచ్ఎం ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ ఎస్ వెంకటన్న జడ్పీహెచ్ఎస్ మస్తీపూర్ పూర్వ హెడ్మాస్టర్ ఎస్ డి అగ్రిప్ప, జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీ వేణాచారి జడ్పీహెచ్ఎస్ బాయ్స్ అమరచింత యుటిఎఫ్ మండల నాయకులు రాములు జడ్పీహెచ్ఎస్ మస్తీపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ప్రభాకర్ ,ఎం పాండు, ఎం నాగరాజు , రామన్ గౌడ్ లు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసి 500 రూపాయలు బోనస్ ఇవ్వండి

ఏఐ కేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్...



నిజామాబాద్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రూపాయల ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేసి అన్ని రకాల పంటలకు క్వింటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని అఖిల భారత రైతు కూలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. తేదీ 30- 9 -2024 సోమవారం రోజున అర్సపల్లిలో లో ఏఐ కేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో భూమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తానన్న నేపథ్యంలో అదికూడా సన్నాళ్లకే వర్తింపచేస్తామని చెప్పడంతో రైతులు అధిక సంఖ్యలో సన్నాలు వేశారని పంటకూడ చేతికి వస్తుందని ప్రభుత్వం వెంటనే బోనస్ ప్రకటించి మద్దతు ధరతో కలిపి రైతుల ఖాతాలో క్వింటలకు 500 రూపాయలు బోనస్ వేయాలని భూమయ్య అన్నారు. ఈ జిల్లాలో కోతలు ప్రారంభమవుతున్నాయి కానీ ప్రభుత్వం ఎప్పటిలాగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీనామేశాలు లెక్కపెడుతుంది. కోతలు ప్రారంభమైన ప్రాంతాలలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారన్నారు. భోధన్ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారస్తులు పచ్చి వడ్లనే కొనేదుకు వస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం ఎనిమీది నెలల పాలనలో రైతులకు పూర్తిస్థాయిలో రుణ మాఫీ చేయలేదని వరన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో రెండు లక్షలు రుణ మాఫీ అమలు చేసి రాబోయే రబీ సీజన్ లో రైతులకు కొత్త రుణాలు అందించాలని వారన్నారు.దీనితోపాటు ఖరీఫ్ సీజన్లో చివరి దశకు చేరి పంట చేతికి వస్తున్న కూడా నేటికీ రైతుకు రైతు భరోసాను ఇవ్వలేదు ఎకరానికి 7500 ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా హామీపై రైతులకు అనుమానం కలుగుతుందని వారన్నారు.ఇప్పటికైనా రైతు భరోసా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో ల ఏఐ కేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాయకవాడి నర్సయ్య,ఉపాధ్యక్షులు టి.కృష్ణ గౌడ్, బి.సాయిలు నాయకులు గోపాల్ ఎన్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు, నాన్-పర్మినెంట్ ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా.....

విజ్ఞాపన పత్రం సమర్పణ....



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : 30వ. తేదీన సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు 26వేలరూపాయలు నిర్ణయించాలని, రామగుండం ఏరియాలో వంద పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని, షెడ్యూల్డ్ పరిశ్రమలలోని కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను సవరించి జీవోలు విడుదల చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఎన్టిపిసి యాజమాన్యం చేసుకున్న అగ్రిమెంట్లను అమలు చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని బీ కేటగిరి సిటీగా నోటిఫై చేయాలని, హమాలీ కార్మికులకు, ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తదితర డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కి సిఐటియు నాయకులు అందజేసి, స్థానిక యాజమాన్యాల ద్వారా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడండి

-రాత్రిపూట వైద్య సేవలు అందించండి.... ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : కేంద్రం లోని ఆరోగ్య కేంద్రంను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ని రోగులతో మాటమంతి మాట్లాడారు. రోగులు పలు సమస్యలు ఎమ్మెల్యే కు తెలిపారు. ముఖ్యంగా రాత్రిపూట చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన రాత్రి డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో అనంతపురం కు వెళ్లాలని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్పందిస్తూ, రాత్రిపూట డాక్టర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులు ను ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎక్స్-రే యంత్రాలు మరమ్మతులు చేపట్టి త్వరగా రోగులకు అందుబాటులో తేవాలని జిల్లా అధికారులకు సూచించారు. గత 5 ఏళ్ల లో ఎమ్మెల్యే ఆస్పత్రిని సందర్శించిన



దాఖలాలు లేవని, నిర్లక్ష్యం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నీటి ఆర్.ఓ., జెనరేటర్ లను ఎమ్మెల్యే శ్రావణిశ్రీ స్వంత నిధులతో మరమ్మతులు చేపించి, అందుబాటులో కి తెచ్చారు. ఔట్ సోర్స్ ఉద్యోగుల జీతాలు గురించి సంబంధించిన అధికారులు తో మాట్లాడతానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ళు ఆస్పత్రిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.

# 21 రకాల బతుకమ్మ ఆకృతులతో పండగ నిర్వహించిన లండన్ కిడ్స్ యాజమాన్యం



నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : నగరంలోని న్యాల్కల్ రోడ్డులో గల లండన్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం సంబరంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మౌనిక మెహెర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకుసంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలు తెలిసే విధంగా బతుకమ్మ కార్యక్రమం 21 రకాల ఆకృతులతో విభిన్నంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ, రమ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వెలమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం.



నిజామాబాద్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :హైదరాబాదులో ఆల్ ఇండియా వెలుమా అసోసియేషన్ ఆధ్వర్యంలో వెల్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నిజామాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ దాదాన్న గారి విక్టర్ రావు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలైన వెల్మ విద్యార్థులకు విద్యలో రాయితీ తోపాటు ఆరోగ్య పరమైన చికిత్స కోసం రాయితీ ఇవ్వాలని ఆయన కోరారు విలమ లో నిరుపేదలు గా ఉన్న వారందరికీ ప్రభుత్వం ఖచ్చితం గా అందరిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారని విట్టల్ రావు తెలిపారు

# సీఐ నిర్లక్ష్యం వల్లే, దళిత కార్మికుడు కోరే శంకర్ ఆత్మహత్నం....

## లోక్ అదాలత్ లో 6903 వేల కేసుల పరిష్కారం....

### రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నమోదైన 66 కేసులలో 17,01,816 నగదు రిఫండ్....

### -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్...



రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి సెప్టెంబరు 28వ. తేదీన నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాలు, సూచనల ప్రకారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి ,15 రోజుల నుండి కేసులలో ఉన్న నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి, లోక్ అదాలత్ లో రామగుండం కమిషనరేట్ పరిధిలో 6903 కేసులు పరిష్కరించడంలో, చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 61 సైబర్ క్రైమ్ కేసులలో, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన 5 కేసులలో కలిపి మొత్తం 66 కేసులలో 17,01,816 నగదు బాధితులకు ఇప్పించేందుకు గౌరవ కోర్ట్ ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగింది అని సీపీ తెలిపారు.

## అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) ::ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారాన్ని చూపడం ప్రధానమని.. విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ఈ వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన.. పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీకుమారితో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, అర్జీదారుని సమస్యను సరైన విధంగా అర్థం చేసుకొని పరిష్కరించాలని సూచించారు. నిర్దేశ గడువులోగా అర్జీలను పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా, మండలస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, నాణ్యత పెరిగేలా అర్జీదారులకు భరోసా కల్పించేలా పనిచేయాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 94 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-37, పోలీస్-14, ఎంఏయూడీ-14, పంచాయతీరాజ్-6, సర్వే-1, కోఆపరేటివ్-1, ఆరోగ్యం-1, సాంఘిక సంక్షేమం-3, పౌర సరఫరాలు-3, బ్యాంకింగ్-2, మైన్స్ అండ్ జియాలజీ-2, ఏపీఎస్ఆర్టీసీ-1, గ్రామీణ నీటి సరఫరా-1, జాతీయ రహదారులు-1, ఎక్సైజ్-1, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్-1, ఉపాధి కల్పన-1, కాలుష్య నియంత్రణ బోర్డు-1, ఇంటర్మీడియెట్ విద్య-1, వ్యవసాయం-1 ఉన్నాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 4న పిసిసి అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి..

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఘన స్వాగతం పలుకుదాం. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి. డిసిసిబి డైరెక్టర్ గోరుగంటి లింగన్న కార్యకర్తలకు పిలుపు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తన సొంత జిల్లా నిజామాబాద్ జిల్లాకు 4 నానిజాంబాద్ వస్తుండడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కలెక్టరేట్ గ్రౌండ్ ప్రాంగణం లో జరిగే భారీ సన్మాన సభకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పిలుపు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. ప్రతి కార్యకర్త గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలించే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని లింగన్న పిలుపునిచ్చారు

## రూ.1,09,000/- విలువగల చైనా మాంజా పట్టుకున్న పోలీసులు సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు...

### లక్ష తొమ్మిది వేల నగదు స్వాధీనం



నిజామాబాద్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :నగరంలోని రెండవ పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా అమ్ముతున్నారని పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పెద్ద బజార్ ఏరియాలో చైనా మాంజాను టాస్క్ ఫోర్స్ పోలీసు చెక్ చేయగా ఎన్ కే షాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు అమ్ముతున్నారని తెలిసి ఎన్ కే కైట్స్ షాపులో వెతకగా రూ.1,09,000/- విలువగల చైనా మాంజా పట్టుకున్నారు. దీనిని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు కూడా నమోదు చేశారు. అనంతరం ఇద్దరిని రెండవ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరు కూడా అమ్మకూడదని ఒకవేళ అమ్మినట్లయితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పట్టణాభివృద్ధికి 1,37 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు



రేపల్లె సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రేపల్లె పట్టణంలో పలు అభివృద్ధి పనులకు కోటి 37 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలియజేశారు సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో పురపాలక సంఘానికి బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు మేనేజర్ ఎన్ వి ఏ ఎస్ ప్రసాదరావు టిపిఓ శ్రీలక్ష్మి ఏఈ జాన్ శామ్యూల్ రామచంద్రరావు లను కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేశారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సభ్యులకు ప్రాధాన్యత నివ్వాలని తెలియజేశారు ఏ జెండాలోని 9 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు 11వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ తమ వార్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని డ్రైనేజీలలో పూడిక తీయడం లేదని ఖాళీ స్థలంలో చెట్టును పెరిగి దోమలు విషపురుగులు తిరుగుతున్నాయని అనేకసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ తమ వార్డులో ఒక్క అభివృద్ధి పని కూడా జరగటంలేదని దీని కారణంగా వార్డులో ప్రజల చేత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు స్పందించిన అధికారులు ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి మొక్కలను తొలగిస్తామన్నారు డ్రైనేజీలో పూడికలను తీయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ టీకేవీ గుప్తా మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు



### -సిఐ,ని బదిలీ చేసి కోరే శంకర్ కు, న్యాయం చేయండి....

### -మాటేటి కనకరాజు, మౌనికను తక్షణమే అరెస్టు చేయాలి...

### -దళిత సంఘాల నాయకుల డిమాండ్....




రామగుండం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : గోదావరిఖని వన్ టౌన్ సిఐ పూర్తి నిర్లక్ష్యం వల్లనే సింగరేణి దళిత కార్మికుడు కోరే శంకర్, మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని దీనికి పూర్తిగా సిఐ , ఏసీపి బాధ్యుడని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో ఏసీపీ, సిఐ లు నిర్లక్ష్యం చేస్తూ బాధితులకు అండగా ఉండాల్సింది పోయి, బాధించే వారికి అండగా ఉంటున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య ,ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు మంద రవికుమార్ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వివిధ కారణాలతో ఫిర్యాదులు చేయడానికి వెళుతున్న దళితులను అవమానపరిచే విధంగా మాట్లాడుతూ, పిటిషన్లు కూడా స్వీకరించడం లేదన్నారు, కుల దూషణ విషయంలో ఫిర్యాదు చేయడానికి వెళుతున్న వారిని అవహేళన చేస్తూ అవమాన పరుస్తున్నారని ఆవేదన చెందారు. దళిత సింగరేణి, కార్మికుడు కోరే శంకరును, గాంధీనగర్లో ఇంటి పక్కనే ఉన్న బీసీ కులానికి చెందిన, మాటేటి కనకరాజు, మాటేటి మౌనికలు కులం పేరుతో తిట్టి చెప్పుతో కొడితే ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లిన కోరే శంకరును అనేక అవమానకర మాటలు మాట్లాడారని, పిటిషన్ కూడా స్వీకరించలేదని తెలిపారు. ఎస్సీ మాదిగ కులం పేరుతో తిట్లు తిని, చెప్పు దెబ్బలు తిన్న కోరే శంకర్ పిటిషన్ తీసుకోకపోవడమే కాకుండా, కోరే శంకర్, కు, వ్యతిరేకంగా మాటేటి మౌనిక ఇచ్చిన పిటిషన్ ను తీసుకొని, కోరే శంకర్ మీదనే కేసు నమోదు చేయడం వల్ల అవమానభారంతో ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడ్డారని వెల్లడించారు. అంతేకాకుండా కోరే శంకర్ ను ఆధార్ కార్డు ,ఫోటో తీసుకు రమ్మని కానిస్టేబుళ్లను ఇంటికి పంపిస్తూ ఫోన్లు చేయడం మూలంగానే భయభ్రాంతులకు గురైన శంకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, దీనికి సి ఐ ప్రధాన కారకుడు అని ఆరోపించారు. ఇంద్రసేనారెడ్డి సీ,తక్షణమే బదిలీ చేయించి దళితులకు రక్షణ కల్పించాలని, శంకర్నను కులం పేరుతో దూషించి చెప్పుతో కొట్టి దాడి చేసిన మాటేటి కనకరాజు, మాటేటి మౌనికను తక్షణ అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి ,రాజయ్య, ఆలిండియా అంబేద్కర్ సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి,లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి, మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా కోఆర్డినేటర్ ఆకునూరి బాలా అంకుష్, బత్తుల శంకర్, ఆకునూరి రాజయ్య, దళిత జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పులేటి పర్వతాలు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, దళిత సంఘాల నాయకులు కనుకుంట్ల రమేష్ ,దళిత సామాజిక పరిరక్షణ హక్కుల సమితి, జిల్లా అధ్యక్షులు చిలుక ప్రసాద్, కోరే శంకర్ సతీమణి కోరే సరోజ, మామిడిపల్లి రాజేశ్వరి, మామిడిపల్లి లలిత, మామిడిపల్లి రవి,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, మేకల సురేష్, రామగిరి రమేష్, ఆరెపల్లి మల్లేష్, ఆకునూరి కొమరయ్య, మాతంగి శివరాజు, మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, గంజాయి రవాణా కట్టడి చేస్తాం: ఎక్సైజ్ సీఐ రమేష్.



పొన్నూరు సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా,పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పొన్నూరు, కాకుమాను, పెద్ద నందిపాడు మండలాల్లో అక్రమ మద్యం గంజాయి రవాణాలను కట్టడి చేస్తామని పొన్నూరు ఎక్సైజ్ సీఐ ఎం.రమేష్ అన్నారు. సోమవారం కార్యాలయంలో నూతన బాధితులు స్వీకరించి మీడియాతో మాట్లాడారు ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన మద్యం పాలసీని సక్రమంగా నిర్వర్తించేందుకు సిబ్బంది సమన్వాయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది సీఐ కు పుష్పగుచ్చాలందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని ఎల్లాపూర్65 డివిజన్ జడ్.పి.హెచ్.ఎస్ భుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాలికలకు మార్షల్ హాట్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల పాటు కరాటే శిక్షణ తరగతులు నేర్పియడం జరుగుతుంది కనుక ఆడపిల్లల ఆత్మ రక్షణ కోసం ఈ కరాటే క్లాసులు అవసరమన్నారు (రాణీరుద్రమదేవి,లక్ష్మీబాయి ఆత్మరక్షణ ) సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం కింద ఈ శిక్షణ ఇవ్వబడుతుంది కనుక బాలికలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని కనుక ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లల ఎదుగుదలకు బాగుంటుందని శరీరం దృఢంగా మారుతుంది మన కోసం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం మనపిల్లల అదృష్టమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ అన్నారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్,రే నుకుంట్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని కరాటే మాస్టర్ లకు ఉపాధి కలిగించేలా ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కనుక హసన్ పర్తి మండలంలోని18 పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేసినారు కానీ హసన్ పర్తి మండల అధికారి ఎంఈ ఓ స్థానిక మండలంలోని మాస్టర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు వారికి సంబంధించిన ఆధార్ కార్డులు, సర్టిఫికెట్లనుపరిశీలించి సంబంధిత పాఠశాలలో కరాటే మాస్టర్లకు కరాటే నేర్పుటకు అవకాశాలు ఇవ్వాలని తెలియజేశారు

## అక్రమాలకు అలవాటు పడిన జనంసాక్షి రిపోర్టర్ కి దేహశుద్ధి,



సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు నియోజకవర్గం,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : అమిన్ పూర్ మున్సిపాలిటీ ఐలాపూర్ తండాలో డబ్బులు డిమాండ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న జనం సాక్షి రిపోర్టర్ సంతోష్ నాయక్ ని బట్టలు ఊడదీసి స్తంభానికి కట్టేసి చితకబాదిన స్థానికులు, బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు ఎవరినైనా అడిగితే వాడికి కూడా ఇదే గతి పడుతుంది అని స్థానికులు హెచ్చరించినారు, జనం సాక్షి యాజమాన్యం రిపోర్టర్ సంతోష్ నాయక్ పై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేసింది, ఆయనకు జనం సాక్షి సమస్త ఇక నుంచి ఎలాంటి సంబంధం ఉండదు, ప్రధాన మీడియా సంస్థల పనిచేసి ఐదు నెలల క్రితం సాక్షిలో చేరాడు, తాజాగా సంతోష్ నాయక్ పై ఆరోపణలు నేపథ్యంలో అమీన్పూర్ విలేఖరి బాధ్యతల నుండి సస్పెండ్ చేసినట్టు సంస్థ ప్రకటించింది.

## స్పీడు బ్రేకర్లు వేయండి



నార్పలసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలో గాంధీ సర్కిల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరుతూ మండల తహసిల్దార్ అరుణ కుమారికి సోమవారం పాత్రికేయులు వినతి పత్రాన్ని అందించారు. గాంధీ సర్కిల్లోనూ, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద అనునిత్యం ఈ మార్గంలో వేలాది వాహనాలు వేగంగా వెళుతున్నాయని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్లు, భవనాల శాఖ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్తానని తహసిల్దార్ అరుణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ముల్లా, వలి, శ్రీనివాసులు రెడ్డి, దాదావలి, రామకృష్ణ పాల్గొన్నారు.ద

## కోరిపల్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, గండేపల్లి, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : గండేపల్లి మండలం పి. నాయకంపల్లి గ్రామంలో కొరిపల్లి మనోజ్ భార్య కొరిపల్లి వందన ఇటీవలే మరణించారు. సోమవారం దశదినకర్మ నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వందన చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతులమోహనరావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం,ఇమ్మెల్ల గంగాధర్ చౌదరి,పాలకుర్తి ఆదినారాయణ,పాలకుర్తి లక్ష్మిపతిరావు,పోతుల దుర్గారావు,పోలిన ఆంజనేయులు,వుండవిల్లి చందుతదితరులుపాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు మోపిదేవి పరామర్శ

### రూ 25 వేలు ఆర్థిక సాయం అందించిన మోపిదేవి



రేపల్లెసెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : పెనుమూడి పులిగడ్డ వారధిపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు పరామర్శించారు. ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఎనిమిది మంది గాయపడ్డారు. అయితే తీవ్రంగా గాయపడ్డ మరో మహిళ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించడంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మండలంలోని పెద్ద అరవపల్లి కి చెందిన మాదాల గంగాధర్ కుటుంబం మచిలీపట్నం మంగినపూడి బీచ్ నుండి అశోక్ లేలాండ్ వాహనంలో వస్తుండగా చీరాల నుండి మచిలీపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. మృతుల కుటుంబాలను క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రూ.25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

## ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలి



రేపల్లె సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రేపల్లె డిపో హైర్ బస్ డ్రైవర్ పై తెనాలి వద్దా జరిగినా దాడిని నిరసిస్తూ...ఆర్టీసీ రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని డిపో ముందు సిఐటియుగా ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ డిమాండ్ చేస్తూ గత శనివారం రేపల్లె నుండి విజయవాడ వెళు తున్న రేపల్లె డిపో ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ పై చింతలపూడి వద్ద మద్యం మత్తులో ఎటువంటి కారణం లేకుండానే గొడవ పెట్టుకుని 3 యువకులు బస్సు లోపలికి ఎక్కి విచక్షణ రహితంగా దాడి చేసి చెయ్యా విరగోటాడిని నిరసిస్తూ,దాడి నేపధ్యంలో రక్షణగా ఉండకుండా చులకనగా మాట్లాడినా రేపల్లె ఆర్టిసి డిపో అధికారుల వైఖరిని నిరసిస్తూ భవిష్యత్తులో హైర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని మదర్ థెరిస్సా హెయిర్ బస్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియుగా రేపల్లె డిపో ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందించటం జరిగింది.రేపల్లె డిపో ఇన్చార్జ్ డిఎంగా ఉన్న తెనాలి ఆర్టీసీ డిఎం తో ఫోన్లో మాట్లాడి సమస్య తెలియజేయడం జరిగింది.ఈ ధర్నా సందర్భంగా సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ పరిధిలో ప్రజా రవాణా లో భాగంగా విధులు నిర్వహిస్తున్న హైర్ బస్ డ్రైవర్ సమ్మెట.వెంకటగోపి పై మద్యం మత్తులో యువకులు దాడి చేయటం దుర్మార్గమని దాడి చేసిన యువకులను శిక్షించాలని,అదేవిధంగా దాడి జరిగినా చోట వాస్తవాలను పరిశీలించి భవిష్యత్తులో మరో డ్రైవర్ పై దాడి జరగకుండా రేపల్లె ఆర్టీసీ డిపో పరిధిలో అధికారులు స్పందించి దాడిని ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయపోవడం నిర్లక్ష్యమని,ప్రజా రవాణాలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్స్ కి రక్షణ కల్పించడానికి ఆర్టీసీ అధికారులు లిఖితపూర్వకంగా పోలీసులుకి ఫిర్యాదు ఇచ్చి రక్షణ కల్పించాలని అన్నారు,డిపో పరిధిలో హైర్ బసు డ్రైవర్లకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో విధులను బహిష్కరించి సమ్మెకు వెళ్తామని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డిపో మదర్ థెరిస్సా హెర్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కే.గోపి,ప్రసాద్,సుబ్బయ్య, భాను,రవీంద్ర,రవికుమార్,సిఐటియు నాయకులు జె.ధర్మరాజు,కే.ఆశీర్వాదం, కేవీ.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు...

## ఆర్డీవో కార్యాలయానికి 12 అర్జీలు నమోదు



రేపల్లె సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సీనియర్ అసిస్టెంట్ ఎన్ ప్రసాద్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేశారు : 216 రేపల్లె మండలం పెనుమూడి వద్ద ప్రహరీ గోడలు నిర్మించడం వలన ప్రమాదాలు జరుగుచున్నవని వాటిని తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ భట్టిప్రోలు మరియు కొల్లూరు మండలాలలో ప్రభుత్వ స్థలాలలో ఉన్న మోటార్ బోర్లను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ చలసాని రాజ్యలక్ష్మి అనువారు నిజాంపట్నం మండలం పల్లపట్ట గ్రామం నందు గల వారి భూములను ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ చలసాని రాజ్యలక్ష్మి అనువారు నగరం మండలం పమిడిమర్రు గ్రామం నందు గల వారి భూములను ఆన్లైన్ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ దావులూరి సుబ్బారావు అనువారు రేపల్లె మండలం ఇసుకపల్లి గ్రామం నందు తన పేరున ఎక్కువగా గల 0.84 సెంట్ల భూమిని తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ నగరం మండలం అల్లపర్రు గ్రామపంచాయతీలో గల బుద్ధలంక బంకు ఇరువైపులా గల ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ . రబ్బా సరోజినీ అని వారు భట్టిప్రోలు మండలం ఒలేరు గ్రామం నందు లంక ల్యాండ్ నకు ఇచ్చినటువంటి పట్టా ను సవరణ చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ వరప్రసాద్ అను వారు కొల్లూరు మండలం నందు వీఆర్వో లుగా పని చేస్తున్న వారు అవకతవకలకు పాల్పడుతున్నారని వారి మీద విచారణ జరిపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ ఏమినేని వెంకట రమణారావు అనువారు నిజాంపట్నం మండలం దిండి గ్రామం నందు గల శ్రీ దిండి జ్ఞాన భక్త ప్రసన్న ఆంజనేయ స్వామి వారి చారిటబుల్ ట్రస్ట్ గుడి అభివృద్ధి నిమిత్తం కొనుగోలు చేసినటువంటి భూమిని సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ అంచ నీరజ అను వారు భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామంలో తనకు గల పట్టా భూమి ప్రక్కన గల ప్రభుత్వ భూమి నందు గల ఆక్రమణలు తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ బొలిశెట్టి ఆదిలక్ష్మి అనువారు రేపల్లె మున్సిపాలిటీ నందు గల జీడీసీసీ బ్యాంకులో రాజీవ్ మహిళా సంఘం డ్వాక్రా గ్రూపు నందు జరిగిన అక్రమాలపై విచారణ జరిపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ సయ్యద్ రసూల్ అనువారు రేపల్లె మున్సిపాలిటీ నందు తనకు కొత్త కరెంటు మీటర్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం 12 అర్జీలు వచ్చినవి. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేసి త్వరితగతిన పూర్తయ్యాలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ కే తాతయ్య



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వంగా కలిసిన పశుసంవర్ధక శాఖ ఏడి, ప్రాంతీయ పశు వైద్యశాల జగ్గంపేట సహాయ సంచాలకులు డాక్టర్ కే తాతయ్య అనంతరం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతీయ పశు వైద్యశాలకు బదిలీపై రావడం జరిగిందని ఈరోజు ఎమ్మెల్యే ను టిడిపి జిల్లా అధ్యక్షులును మర్యాదగాపూర్వకంగా కలిశానని తెలియజేశారు. ఆయన వెంట టిడిపి యువనేత జేవియర్ గ్రూప్స్ అధినేత జీనుమణి బాబు ఉన్నారు.

## 9వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్.



పొన్నూరు **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని తొమ్మిదవ వార్డులో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు. వార్డు లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రజలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ల్లో సైడుకాలువలు మరమ్మతుడు చేయాలని అక్కడక్కడ నంబర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో సమస్యలు లేకుండా చూసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి కార్యక్రమంలో

### ఎంపీపీఎస్ స్కూల్ ప్రారంభోత్సవం,



పటాన్చెరువు నియోజకవర్గం, **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 5వ బ్లాక్ బస్తి దవాఖాన పక్కన ఉన్న ఎంపిపిఎస్ స్కూల్(చిన్న స్కూల్) లో నూతనంగా 1.58 కోట్ల నిధులతో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా స్కూల్ కొరకు నిర్మించిన భవనం నిర్మించడం జరిగింది,ఈరోజు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్కూల్ స్టూడెంట్స్ తో మార్చి ఫాస్ట్,అంగన్వాడీ,స్కూల్ టీచర్ లతో మంగళహారతులు పట్టించి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ,పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ,స్థానిక ప్రజాప్రతినిధులు ఎక్స్ కార్పొరేటర్ అంజయ్య , కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తదితరులు ముఖ్య నాయకులకు ఆహ్వానం పలికి,అందరు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులూ,కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## అన్న ఎన్టీఆర్ స్పూర్తి ఈ అన్నా క్యాంటీన్ లు

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. రెండు సంవత్సరాలుగా జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద దాతల సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ఈ సోమవారం సింగపూర్ కందుల శివప్రసాద్ కృష్ణ క్రాంతి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నదానం చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడని ఆయన స్ఫూర్తితో దేశ విదేశాల నుండి కూడా ఈ అన్న క్యాంటీన్ కు సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు . ఈరోజు సింగపూర్ వాస్తవ్యులు కందుల శివప్రసాద్ కృష్ణ కాంతి దంపతులు ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు, అడబాల వెంకటేశ్వరరావు, పార్థసారథి, మూర్తి, రామారావు, దేవరపల్లి మూర్తి, యల్లమిల్లి సీఎం, దాపర్తి సీతారామయ్య, వెలిశెట్టి శ్రీను, దేగల సత్తిబాబు, అడబాల పెదబాబు, నడ్ల చిరంజీవి సందక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతి జూనియర్ కళాశాల లో ముందస్తు బతకమ్మ సంబరాలు

### ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ



హుజురాబాద్ నియోజకవర్గం **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు...ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నారు.. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు,ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,కళాశాల డైరెక్టర్లు కొండ విజయ్, రహమాన్ ఖాన్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు...

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభం.







పొన్నూరు**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్, యూఎస్ఏఐడీ, సిఫార్, వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ట్రీ బేస్డ్ ఎంటర్‌ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను (టీబీఈఐసీ)" సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్ హాజరై సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ట్రీ బేస్డ్ ఎంటర్‌ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా విజ్ఞాన్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ దేశంలోనే రెండవ అత్యధికమైన ఇంకుబేషన్ సెంటరని తెలియజేసారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచడంతో పాటు జనాభా ప్రయోజనాలను ప్రభావితం చేయడానికి, గ్రామీణ యువతతో పాటు వ్యాపారవేత్తలలో స్కిల్స్‌ను అభివృద్ధి చేసి లక్ష్యాలను సులభతరంగా అందుకునేలా చేయడమే ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సెంటర్ సహాయంతో రైతుల నుంచి సేకరించిన చెక్కకు వీలైనంత విలువను జోడింపచేయటం, నాన్‌వుడ్ ట్రీస్ అవుట్ సైడ్ ఫారెస్ట్ ఉత్పత్తులకు కూడా విలువ జోడించటం, ఆసక్తి కలిగిన ఔత్సాహిక ఇంక్యుబేటీస్‌కు తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం దేశంలోని ఏడు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్) జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ ప్రయోజనాల కోసం అడవులను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇంక్యుబేషన్ సెంటర్ సహాయంతో స్థానిక వాతావరణాన్ని మెరుగుపరుస్తూ స్థిరమైన వ్యాపారాలను నడపడానికి, స్కిల్స్, నాలెడ్జ్‌ను డెవలప్ చేసుకోవచ్చన్నారు. ట్రీ%-%బేస్డ్ ఎంటర్‌ప్రైజ్ ఇంక్యుబేషన్ సెంటర్ అనేది ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆగ్రోఫారెస్ట్రీ పద్ధతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఈ సెంటర్‌లను ప్రోత్సహించడం ద్వారా కేంద్రం స్థానిక కమ్యూనిటీల జీవనోపాధికి మద్దతు ఇవ్వడమే కాకుండా సంప్రదాయ అటవీ ప్రాంతాల వెలుపల చెట్లను విస్తరించడంలో కూడా సహాయ పడుతుందన్నారు. పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరచడంలోను, రాష్ట్రంలో వాతావరణ స్థితిస్థాపకతను నిర్మించడంలో ఇటువంటి ప్రయత్నాలు చాలా కీలకమన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచినట్లైతే ప్రజల జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరుస్తుందన్నారు. అడవులను విపరీతంగా నరకివేయడం వలన ఉష్ణోగ్రతలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. తత్ఫలితంగా వచ్చే పరిణామాలను మనం తట్టుకోలేమన్నారు. అందువలన ప్రతి విద్యార్థి కూడా ఖాళీ ప్రదేశాలలో గ్రీనరీ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచి పర్యావరణ సమతుల్యానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్, ఇండియాలోని యూఎస్ఏఐడీ ఎన్విరాన్‌మెంట్ టీమ్ లీడ్ సౌమిత్రి దాస్, ఐసీఆర్ఏఎఫ్%-%సిఫార్ సీనియర్ అడ్వైజర్ డాక్టర్ రవి ప్రభు, ఐసీఆర్ఏఎఫ్%-%సిఫార్%-% టీవోఎఫ్ఐ ప్రోగ్రామ్ చీఫ్ ఆఫ్ పార్టీ మనోజ్ దబాస్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకుల పేర్లు చెబుతూ టౌన్ ప్లానింగ్ అధికారుల విధులకు అడ్డుపడుతుండడమే కాకుండా నేరుగా ఫోన్లు చేయించి మరీ బెదిరిస్తున్నారు..

### రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం



శేర్లింగంపల్లి **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** జిహెచ్ఎంసి సర్కిల్ 20, పరిధిలోగల మసీద్ బండ ప్రభుపాద లేఅవుట్ లో అపరిమిత నిర్మాణాలకు అడ్డగా మారింది 200 గజాలలో ఐదు నుంచి ఆరు అంతస్తుల భవనం ఎలాంటి సెట్ బాగ్స్ లేకుండా నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే లింగంపల్లి తారా నగర్ శ్రీనివాస బీరువా మరియు అల్మారి మ్యానుఫ్యాక్చర్ షాప్ కి ఎదురుగా నిర్మిస్తున్న మరో భవనం ఇంటి నెంబర్ : 2-99/1/1 లోని 180 గజాలలో దీనికి మూడు వైపులా ఉన్న భవనాలకు మొత్తంగా ఆనిచ్చి ఏమాత్రం గ్యాప్ లేకుండా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ నుంచి ఎలాంటి పరిమితులు లేకుండా నిర్మిస్తున్నారు, ఈ నిర్మాణల పట్ల చర్యలు తీసుకునేందుకు వెళ్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులను బెదిరించే విధంగా నడుచుకుంటున్నారు, మై అన్నకే సాత్ రహతాహు. నేను ఫలానా వ్యక్తి వెంట ఉంటాను, నేను అతని అనుచరుడిని బడా బాబుల పేర్లు అధికార పార్టీ నాయకుల పేర్లు చెబుతూ బెదిరింపులకు పాల్పడుతుండడం కాకుండా వాళ్లు ఎవరికీ అయితే అనుచరులుగా ఉన్నారో వాళ్లతో ఫోన్లు చేసి ఆ నిర్మాణం నా అనుచరుడిదని దానిపట్ల ఎలాంటి చర్యలు తీసుకోవాదు అంటూ టౌన్ ప్లానింగ్ అధికారుల విధులకు అడ్డుపడుతుండడమే కాకుండా మా మాట కాదని చర్యలు తీసుకున్నట్లయితే మీకు తెలుసు కదా మేము అధికార పార్టీ నాయకులం అనే విషయాన్ని మర్చిపోకుండా మాకు మా అనుచరులకు సహకరించి చూసి చూడనట్లుగా వదిలేయండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు, మరి ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అధికార పార్టీ కి చెందిన ఒక ముఖ్య నేత టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన (చైన్ మ్యాన్లకు) చరవాణి ద్వారా తిట్ల పురాణం వినిపించారు అని అనుకుంటున్నారు..



## సారా బట్టిని ధ్వంసం చేసిన పోలీసులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామ శివారున అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావుకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారు చేసేందుకు డ్రమ్ములలో నిల్వ ఉంచిన 800 లీటర్ల బెల్లపు వూటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై రఘునాథ రావు తెలిపారు.

## అమాత్యులకు ఈ సమస్య కనపడదా!..



పొన్నూరు**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లోని టిట్కో గృహాలకు వెళ్లే ప్రధాన రహదారి ఎస్ టి కాలనీ వద్ద నెలల తరబడి త్రాగునీరు పైపులైను పగిలి నీరు వృధాగా పోతుంది. టిట్కో గృహాలకు వెళ్లాలంటే ఇదే రహదారిపై మంత్రులు, ఎమ్మెల్యే ,కమిషనర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా అమాత్యులకు ఈ సమస్య కంటపడలేదనటం ఆశ్చర్యం కలిగిస్తుంది. వార్డు సచివాలయ సిబ్బంది పదుల సంఖ్యలో రోజు రాకపోకలు సాగిస్తున్న ఒక్క అధికారి కూడా సమస్యపై దృష్టి సారించకపోవడం వారి విధి నిర్వహణలో అలసత్వం స్పష్టంగా కనబడుతుంది. 2 వేల మంది గృహ వాసులు ఈ రహదారిలో రోజు ప్రయాణం సాగిస్తూ ఈ ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా సమస్యను పరిష్కరించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

## కోర్ట్ ఎదుట న్యాయవాదుల ధర్నా





నిజామాబాద్**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశమై న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని తీర్మానించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్రంలో టెన్యూర్ పిపి నియామకం విడానని కొనసాగించాలని 41(ఎ) సిఆర్పిసి, 35 బిఎన్ఎస్ఎస్, సిఆర్పిసి అమెండ్మెంట్ చేయాలని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, న్యాయవాదులు డాన్సల్, సురేష్, పిల్లి శ్రీకాంత్, ఏర్రం గణపతి, వి భాస్కర్, శ్రీధర్, విశ్వక్ సేన్, ఆశ నారాయణ, భిక్షపతి, శివాజీ భోస్లే, సాయన్న, జైపాల్, మహిళా న్యాయవాదుల కవితారెడ్డి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తలకు భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ కవచం ...

### -వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి...

### -బాపట్ల డిఎస్పి రామాంజనేయులు...



బాపట్ల**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** హెల్మెట్ తలకు భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ కవచం అని వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి...లిఅని డిఎస్పి రామాంజనేయులు అన్నారు వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అలాగే హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు.. బాపట్ల పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకూడదు, ఒకవేళ జరిగిన ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మహమ్మద్ జాని, రూరల్ సీఐ లు హరికృష్ణ, గంగాధర్, వారి సిబ్బంది ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు ..

## పోలీస్ కమిషనర్ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్మూర్ ఏసిపి...





నిజామాబాద్ **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** సోమవారం ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి గారు పోలీస్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, ఐపీఎస్.,ని పుష్ప గుచ్ఛము ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

## బంజారా బజరంగి బేరి రేచర్ల కమిటీ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లకు శుభ తిథి కార్యక్రమం



టి నరసాపురం **సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బంజారా బజరంగీ భేరి, రేచర్ల కమిటీ మరియు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్స్ లలో శుభ తిథి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు చికెన్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా రమేష్ నాయక్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, పిల్లలకు కడుపు నిండా భోజనం పెట్టడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. మండల నాయకుడు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను, పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించినప్పుడే రేపటి పౌరులు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారి, దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామఅధ్యక్షులు లకావత్ శివ లకావత్ రామచంద్ర రావు కోశాధికారి కుసునోత్ వెంకన్న బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలుగొన్నారు.



## టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గంపేట నూతన సీఐ వై ఆర్ కె శ్రీనివాస్



కాకినాడ జిల్లా, జగ్గంపేట,**సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :** జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా నియమితులైన వై ఆర్ కే శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు చేపట్టిన ఆయన జగ్గంపేట రావులమ్మ నగర్ లోని జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగ్గంపేట సర్కిల్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటానని శాంతిభద్రతలు కాపాడుతానని సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు పాల్గొన్నారు.



## పౌర హక్కుల పై అవగాహన



నార్పల, ,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని గారబావి కొట్టాలు కాలనీలో అధికారులు సోమవారం పౌర హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను కాలనీవాసులకు అధికారులు వివరించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతి రాణి, ఏఎస్ఐ నాగరాజు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విజయ్ కుమార్, వీఆర్వో నాగరాజు, పిసి హరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానము నందు పిచ్చి మొక్కల తొలగింపు



నందలూరు, ,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ అరవపల్లి లో ఉన్న నందలూరు జిల్లా పరిషత్ క్రీడా మైదానము నందు పాదచారులకు, క్రీడాకారులకు ఇబ్బందికరంగా పెరిగిన పిచ్చి మొక్కలు మరియు ముళ్ళ పొదలను వాకర్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో సోమవారం నాడు తొలగించడం జరిగింది. మండలంలో ఉన్న ఒకే ఒక జిల్లా పరిషత్ క్రీడా మైదానం ఇటు స్కూలు విద్యార్థులు ఉపయోగించుకోకపోవడంతో విపరీతంగా పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలతో చిన్నపాటి అడవిని తలపిస్తున్నది. వాటితో పాటు చుట్టుపక్కల వాళ్ళు చెత్త ఉపయోగం లేని వస్తువులను వేసి డంప్ యార్డ్ గా ఉపయోగించుకుంటున్నారు. దీంతో క్రీడ మైదానం అస్తవ్యస్తంగా తయారై ఆడుకోవడానికి ఉపయోగం లేకుండా పోతుంది. ఇటు స్కూల్స్ కు సంబంధించిన వారు కానీ ప్రజా ప్రతినిధులు గాని అధికార ప్రతినిధులు ఎవరు పట్టించుకోకపోవడంతో మండలవాసులు తీవ్ర అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. వాకర్స్ క్లబ్ సంస్థ సభ్యులు సహకారంతో వారి సొంత నిధులతో బాగు చేయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్రీడా మైదానం అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, వాకర్ మన్నెం రామమోహన్, వాకర్ శ్యామనబోయిన గురు ప్రసాద్, వాకర్ కుర్రా మణి యాదవ్, వాకర్ జంగం శెట్టి హరిప్రసాద్, వాకర్ గాడి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షాట్ పుట్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమర్ ఉస్మాన్ అలీ



నందలూరు, ,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :ఇటీవల ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్. జి. ఎఫ్.) ఆధ్వర్యంలో జరిగిన షాట్ పుట్ పోటీల్లో మండలంలోని నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థి సయ్యద్ ఉమర్ ఉస్మాన్ అలీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కడపలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల్లో ఉమర్ ఉస్మాన్ అలీ రెండవ స్థానంలో నిలిచడాన్నారు. ఇందుకోసమై పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయని గౌరీ చేసిన కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుని గౌరీని, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమర్ ఉస్మాన్ అలీని సోమవారం ఉదయం శాలువతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి ఉమర్ త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనపరచి పాఠశాలకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, గంగనపల్లి వెంకటరమణ, సుబ్బరాయుడు, విజయ కుమారి, తులసి స్వర్ణలత, రమణమ్మ, జ్యోతి ప్రియ తదితరులు పాల్గొని సత్కరించారు.

## మెరుగైన సేవలు అందించేందుకు.... ప్రజా దర్బార్

### రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

రేపల్లె ,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) :ప్రజలకు మెరుగైన పాలన, పౌర సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యపసాద్ తెలిపారు. సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి వస్తున్న వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించగా, మరికొన్నిటిని పరిశీలించి, విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ప్రజలకు మంచి సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. ప్రజలకు మేలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

## గృహనిర్బంధించిన మాకు న్యాయం చేయండి మహాప్రభు.



చాట్రాయి. సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కోటపాడు గ్రామంలో చీపు దుర్గారావు, చీపు నాగరాజు,చీపు వెంకటేశ్వరరావు. అనువారి మూడు కుటుంబాలను మరియు15 గేదెలను ఇంటి నుంచి బయటకు రాకుండా త్రాగటానికి నీళ్లు తెచ్చుకోవడానికి కూడా వెళ్లకుండా పిల్లలను స్కూలు కూడా వెళ్లకుండా ఫెన్సింగ్ వేశారని గత 50 సంవత్సరాల నుంచి ఆ దారిలోనే నడిచామని ఇప్పుడు మీకు దారి లేదని అదే గ్రామానికి చెందినవేముల నాగేశ్వరరావు. వేముల శివకృష్ణ. వేముల దుర్గారావు అనేవారు గృహ నిర్బంధన చేశారని. తెలిపారు. ఈ విషయంపై ఎమ్మార్వో గారి దగ్గరికి మరియు చాట్రాయి పోలీస్ స్టేషన్ కు వెళ్ళామని న్యాయం జరగలేదని. మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి. దారిలో అడ్డంగా వేసిన ఫెన్సింగ్ ను తొలగించి ఫెన్సింగ్ వేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోని మా కుటుంబాలకు న్యాయం చేస్తారని కోరుచున్నారు.

## సిరిపురం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఏలేశ్వరం,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి గౌతమి నేత్రాలయం వారి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,గ్రామ టీడీపీ నాయకులు బచ్చల నాగేశ్వరరావు, కాకర బాబ్జి,వనుం మంగ, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావులతో కలిసి డాక్టర్లు ఉచితంగా వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా బచ్చల నాగేశ్వరరావు మాట్లాడుతూ వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ ల్యాండ్ లార్డ్ కొత్త ప్రభాకర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలోటీడీపీ నాయకులు చిక్కాల లక్ష్మణరావు హరేరాం, రమేష్, మైరాల కనకారావు జగటాబ్ సూరిబాబు గౌతమి నేత్రాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైకాపాను వీడి తెదేపా పార్టీలో చేరిక

-రాజంపేట వైసీపీలో
కొనసాగుతున్న వలసల పర్వం
-నా రాజకీయ ప్రయాణం
అంతా నారా లోకేష్ తోనే
-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార
ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



నందలూరు,సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : మండలంలోని టంగుటూరు గ్రామంలో వైకాపా నాయకులు బొజ్జల ఈశ్వరయ్య మరియు అల్లబకాష్ వారి అనుచరులు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం నాడు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షాన దాదాపు 40 కుటుంబాల వరకు తెదేపా పార్టీలోకి చేరారు. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో టంగుటూరు గ్రామంలో 400 పైబడి ఓట్లు మైనస్ వచ్చిందని దానిని పూడ్చాలంటే రాబోయే ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ఏకపక్షంగా గెలవాలంటే. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నారా లోకేష్ ను ముఖ్యమంత్రి చేయాలంటే అందరినీ కలుపుకొని వైకాపా పార్టీకి రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి లేని విధంగా చేస్తామన్నారు. టంగుటూరు గ్రామంలో ఏకగ్రీవంగా ఎంపీటీసీ, సర్పంచ్ లను చేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. ఇలాగే టంగుటూరు గ్రామమే కాకుండా నందలూరు మండలాన్ని ఒక తెలుగుదేశం పార్టీ కంచుకోటగా నిర్మిస్తామని, రాబోయే ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చినా అతను గెలపొందాలంటే ఒక నందలూరు మండలంలో 8 వేల నుండి 10 వేల వరకు మెజార్టీని వచ్చే రీతిలో ఇప్పటి నుంచే పునాదులు వేస్తున్నామని తెలిపారు. ఇది వారి స్వార్థం కోసం కాదని కేవలం పార్టీ మీద ప్రేమతో పార్టీ మీద అభిమానంతో ఆయన ఉన్నంతవరకు పార్టీ వెనక పడకూడదు అనే ఒక ఆశతో ముందుకు వెళ్తున్నానని, వైకాపా నుండి వచ్చిన నాయకులు మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మి నరసయ్య టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య తెర వెనక ఉండి మద్దతు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. బావజలం ఉన్న అందరిని కలుపుకొని రాబోయే రోజుల్లో విజయదంక మోగించి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి 20 సంవత్సరాల వరకు నందలూరు మండలంలో వైకాపాను భూపాతాలానికి అనగతొక్కడానికి తెదేపా పార్టీ పునాదులు బలంగా వేస్తున్నామని తెలిపారు. మాకు ఏకైక నాయకుడు నారా లోకేష్ బాబు అని మేము రాజకీయాల్లో ఉన్నంతవరకు నారా లోకేష్ తోనే పని చేస్తామని, ఆయన సారథ్యంలో కొనసాగుతామని, అది కాని రోజు వేరే పని చేసుకుంటామని, రాజకీయాల్లో కొనసాగే పరిస్థితి ఉండదని తెలిపారు. పదవులు కోసమో నా స్వార్థం కోసం నేను ఎప్పుడు రాజకీయాలు చేయలేదని, కేవలం పసుపు జెండా పసుపు కండువా నారా లోకేష్ ఇదే మా ఆశయం అని, రానున్న రోజుల్లో రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని రాజంపేట ప్రజలందరూ తెదేపా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో భువన బోయిన లక్ష్మీనరసయ్య, పెంచలయ్య, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, మదన్ మోహన పురం సర్పంచ్ చుక్కా యానాది, కోనాపురం ఉపసర్పంచ్ పుల్లయ్య, తెదేపా పార్టీ నాయకులు కొండయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కొండయ్య,కడప శ్రీనివాసులు, చింతకాయలపల్లి విద్యా కమిటీ చైర్మన్ తోకల వెంకట రమణ,మునగ హరి, టంగుటూరు హరి,తోట కృష్ణయ్య, శేఖర్, టంగుటూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## పులుమామిడి గ్రామంలో ఊరడి లింగయ్య, మానయ్య ఇండ్లలోని వస్తువులనునట్టేట ముంచిన భారీ వర్షం..!!

### దంచికొట్టిన వాన..ఇంట్లో చేరిన నీరు...!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని పులు మామిడి గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నవాబ్ పేట మండలం పులుమామిడి గ్రామంలో ఊరడి లింగయ్య, మానేయ్య పలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరి ఇంటిల్లిపాదిని అవస్థకు గురి చేసింది. ఇంటిలోనే వంట సామాన్లు పప్పు దినుసులు. 4, క్వింటాళ్ల జొన్నలు, 605 క్వింటాళ్ల బియ్యము, 70 కిలోల గోధుమలు, 30 కిలోల శనగపప్పు, 40 కిలోల కందిపప్పు, వర్షపు నీరులో నాని ముద్ద అయిపోయినవి అని బాధితులు బోరున విలపించి పోయినారు. సోమవారం ఉదయం గ్రామస్తులందరూ వారి ఇంట్లోకి చేరి వారిని ఓదార్చినారు.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఇలాఉన్నాయి.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం పులు మామిడి గ్రామంలో ఆదివారం రాత్రి ఎడతెరిపి లేకుండా సుమారు రెండు గంటలు కురిసిన భారీ వర్షానికిగ్రామం పక్కన ఉన్న మర్రి భూపాల్ రెడ్డి పొలాల నుండి ఒకేసారి వరద నీరు రావడంతో సమీపంలో ఉన్న పలు ఇండ్లలోకి వరద పెద్ద ఎత్తున రావడంతో ఇంట్లో ఉన్నటువంటి ఊరడి లింగయ్య, మానేయ నిత్యవసర వస్తువులు,ధాన్యపు గింజలు,బట్టలు,తదితరులు వస్తువులన్నీ నీటమునిగాయన్నారు.వరద (వర్షపు )నీరు ఒకేసారి ఇంట్లోకి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం విషయం తెలుసుకొని గ్రామ పెద్దల సహాయంతో జేసీబీ పెట్టి వరదను తొలగించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్ , మరియు వారిసిబ్బంది.మరోసారి వర్షపు నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటానని బాధిత కుటుంబ సభ్యులకు పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్ ధైర్యం చెప్పుకొచ్చారు. మరియు అదేవిధంగా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ముందర ఉన్న పీట ఆగులో భారీ వర్షం వల్ల చెట్లు కొమ్మలు వచ్చి వెజ్ పై నిలిచిపోయిన సందర్భంగా కొమ్మలను గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి తీసుకువచ్చి వాగులో నిల్చుకుని నిలిచిపోయినటువంటి తీసివేసి రాకపోకలకు ఇబ్బంది లేదు ఇబ్బంది లేకుండా పూర్తి చేసిన పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్. గ్రామంలోని ఏ చిన్న సమస్య ఉన్నా అందరికీ అందుబాటులో ఉండే రామకృష్ణారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలోని ఏ సమస్యలు ఉన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉండే రామకృష్ణ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులు ఆశిస్తున్నారు. ఆదివారం రాత్రి భారీ వర్షం పడడం వల్ల అర్ధరాత్రి సమయంలో ఇంటి యజమాని మానేయ లింగయ్యలు వెంటనే రామకృష్ణారెడ్డి కి జరిగిన సంఘటన తెలుపగా వద్దకు చేరుకొని నీళ్లను బయటికి వెళ్లే విధంగా ప్రయత్నం చేశారు తెలిపారు. కార్యక్రమంలో సోమవారం ఉదయం గ్రామస్తులంతా మానేయ ఇంటికి చేరుకొని వారి వారికున్న సమస్యలను ఇబ్బందిలను చూపించారు.

## గంగవరం గ్రామంలో వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్



కొయ్యలగూడెం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం గంగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల కుమారుడు వివాహ వేడుకలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ .పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ "శ్రీ బొరగం శ్రీనివాస్" హాజరై నవ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ ఏలూరు జిల్లా కార్యదర్శి బెల్లాన శ్రీనివాస్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాడపల్లి రాధాకృష్ణ.చందర్రావు.కొయ్యలగూడెం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆకుల అరుణ.కొయ్యలగూడెం మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు నాయుడు నీలాకాంత్.కొయ్యలగూడెం మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు ఆరేటి వీరపండు .బీసీ సాధికార కమిటీ సభ్యులు నిమ్ము జగదీష్.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు కొత్త రమ. గంగవరం తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది...



## పొన్నూరు మున్సిపల్ టిపిఎస్ గా రాఘవరావు నియామకం.



పొన్నూరు సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా పీ. రాఘవరావు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పొన్నూరుకు వచ్చారు. బాపట్ల, తెనాలి, మంగళగిరి,గురజాల, దాచేపల్లి,తాడేపల్లి,వెంకటగిరి మున్సిపాలిటీలో పనిచేశారు. పొన్నూరు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## డీఎస్సీ ఫలితాల్లో అమరచింత విద్యార్థుల ప్రభంజనం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో వనపర్తి జిల్లా అమరచింత విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టణానికి చెందిన కొత్త గౌని అనిల్ ఎస్జిటి విభాగంలో 74.04 మార్కులు సాధించారు. ఇదే పట్టణానికి చెందిన తిరుమల అనిత 73. 74 మార్కులు సాధించి అత్యధిక ప్రతిభ కనబరిచారు. జిల్లాలో అనిల్ కు 21వ ర్యాంకు రాగా, అనిత 26వ, ర్యాంకు సాధించింది. డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను అమరచింత విద్యాభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు..



నిజామాబాద్ సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 62 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, అంకిత్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండిరగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి కార్యక్రమానికి 52 అర్జీలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.



ఎమ్మెల్యే బూర్ల(కాకుమాను సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 52 అర్జీలు అందాయని మండల తహసీల్దార్ బి. వెంకట స్వామి సోమవారం తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల. రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల వద్ద నుండి సమస్యలతో కూడిన వినతి పత్రాలను తీసుకొని వాటిని సత్వర పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నువ్వుల సునీల్ చౌదరి, సంఘం డైరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మామిళ్ళపల్లి రామ్ గోపాల్, రాష్ట్ర తెలుగు యువత రైతు అధ్యక్షులు నక్కల అగస్టీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లమోతు పూర్ణచంద్రరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీధర్, మండల శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ ను పోలవరం డి.ఎస్.పి ను మర్యాదపూర్వకంగా కలిసిన అప్పలరాజు గూడెం టిడిపి నాయకులు





టి .నరసాపురం సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం అప్పలరాజు గూడెం గ్రామ టిడిపి నాయకులు రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ ను కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ అందరి ఆశీస్సులు వల్లనే ట్రైకర్ చైర్మన్ పదవి గిరిజన సంక్షేమానికి వారి అభివృద్ధికి కృషి చేసే భాగ్యం కలిగిందని అన్నారు. ఈ పదవి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పోలవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే పోలవరం డిఎస్పి నీ కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.టి.నర్సాపురం మండలం నుండి టిడిపి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో మయన్మార్ వణికిపోతుంది.

మయన్మార్ : భారీ వర్షాలతో మయన్మార్ వణికిపోతుంది. యాగీ తుపాను మయన్మార్ పై విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది వరదలో గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐ.రా.స తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది.

5 లక్షలమంది సంక్షోభంతో అల్లాడుతున్నారు : ఐరాస

ఈ సంక్షోభం మయన్మార్‌లో ప్రజల కష్టాలను మరింతగా పెంచింది. 2021లో మిలటరీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మిలియన్ల మంది ప్రజలు మూడు సంవత్సరాలకు పైగా యుద్ధంలో బాధపడ్డారు. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమవ్వడంతోపాటు రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా దెబ్బతింది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐరాస తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. వియత్నాం, థాయ్ లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మంది చనిపోయారు.

## కాలుష్య కారక కంపెనీలను ప్రోత్సహించము ..

### గుమ్మళ్ళదొడ్డి అస్సాగో కంపెనీని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తూర్పుగోదావరి జిల్లా, గోకవరం, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : కాలుష్య కారక కంపెనీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుమ్మళ్ళదొడ్డి లో నిర్మించిన అస్సాగో కంపెనీని స్థానిక గ్రామస్తులతో కలిసి సోమవారం నాడు అయన సందర్శించారు. ధ్వని, వాయు, నీటి కాలుష్యాలతో సమీప గ్రామ ప్రజలు కంపెనీ ముందు ధర్నా నిర్వహించిన నేపథ్యంలో ప్రజలు, యాజమాన్యం పిలుపు మేరకు అస్సాగో కంపెనీని సందర్శించడం జరిగిందన్నారు.ఫ్యాక్టరీని ప్రారంభించేటప్పుడే సాంకేతిక సమస్యల వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటే బావుండనని ఆయన తెలిపారు.రాష్ట్రంలో నూతన ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటుగా, ఫ్యాక్టరీల వల్ల సమీప గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. రోజుల వ్యవధిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాంకేతిక నిపుణులతో ఒక కమిటీ వేసి ఇక్కడ ఉన్నటువంటి పొల్యూషన్ కు సంబంధించిన రిపోర్టు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజల ఆందోళనను కంపెనీ పరిగణలోకి తీసుకోవాలని లేని పక్షంలో తానే స్వయంగా ధర్నాకు దిగాల్సిన పరిస్థితులు వస్తాయన్నారు. అదే సమయంలో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనలో అధిక ప్రాధాన్యం కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనసేన కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో కాగడాల ప్రదర్శన నిర్వహించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం జగ్గంపేట టౌన్ లో కాగడాల ప్రదర్శన నిర్వహించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ముందుగా జగ్గంపేట నియోజకవర్గానికి ఇలవేల్పు అయినా రావులమ్మ తల్లి గుడి దగ్గర దీపారాధన చేసి అక్కడి నుంచి కాగడాలతో ర్యాలీగా జగ్గంపేట విష్ణు ఆలయం వరకు సనాతర ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని నినాదాలతో వెళ్లారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో తిరుపతి లడ్డు అపవిత్రం చేసినందుకు గాను తమ నాయకుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా మేము గత వారం రోజుల నుంచి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉపవాస దీక్షలు వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో నిర్వహించామని, ఈరోజు జగ్గంపేట టౌన్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం రావులమ్మ తల్లి గుడి దగ్గర నుంచి కాగడాల ప్రదర్శన చేస్తూ ర్యాలీగా విష్ణాలయం వరకు వెళ్ళామని తెలియజేశారు, హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డుని కల్తీ చేసి జగన్ రెడ్డి హిందూ మనోభావాలను దెబ్బతీశారని, గత ప్రభుత్వం మీద వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేసి జగన్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని కోరారు. అలాగే వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలుతున్నారని పవన్ కళ్యాణ్ ని విమర్శించే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు,మాదారపు వీరబాబు,మరిసే రామకృష్ణ,,కుంచే కోటి,రాజనాల శ్రీను,కాబోలు స్వామి,మొగిలి గంగాధర్,ఎంపీటీసీ దొడ్డా శ్రీను,సురపురెడ్డి నరేష్, ఉలిసి ఐరాజు, ఎల్లపు దొరబాబు,ఎంపీటీసీ గోకాడ రాజా,నాగు,నల్లల శివ,రాపేటి చిట్టిబాబు, కరుణాకుల సూరిబాబు,కాయల మణికంఠ,పాలెం బాబీ, రాయుడు,పితాని వీరబాబు,సుంకర శ్రీనివాస్, పదిలం మురళీకృష్ణ, దోసపాటి సుబ్బారావు,సుంకర రాజు, పాఠం శెట్టి తేజ,గోకేడ రమణ, పాఠం సెట్ రమేష్,ఉలిసి శ్రీనివాస్ రేవూరి శ్రీనివాస్, బచ్చుల రాజు, కొలిమల్ల ఆదియ, సూరిబాబు, వీరబాబు,పబిరెడ్డి మణికంఠ జనసేన నాయకులు పాల్గొన్నారు.



## ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను పాల్పడిన, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన , గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది...!!

-ప్రజలు నచ్చే , మెచ్చే విధంగా పోలీస్ అధికారులు పని చేయాలి.

-మల్టీ జోన్-2, ఐ జి పి వి. సత్యనారాయణ, ఐపీఎస్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (జనం రిపోర్టర్) : వికారాబాద్‌జి జిల్లా నందు అకస్మాత్తుగా పర్యటించి వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ నందు నమోదైన కేసులను గురించి, పెండింగ్ ఫైల్స్ గురించి తెల్సుకోవడం జరిగింది. అనంతరం ఐ జి పి జిల్లా పోలీస్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మల్టీ జోన్-2, ఐ జి పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటించి, పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. పోలీస్ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను తెలుసుకొని వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, ప్రజలు మెచ్చే విధంగా, ప్రజలకు నచ్చే విధంగా పనిచేసి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచిపేరు తీసుకొని రావాలని, ఇసుక, పిడిఎస్ బియ్యంలను అక్రమంగా తరలించిన, గంజాయి, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వెంటనే కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి. అలవాటు ప్రకారం ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన రికార్డ్స్ నమోదు చేసి వెంటనే సస్పెక్ట్ షీట్స్ తెరవాల్సిందిగా ఐ జి పి సూచించడం జరిగింది. జిల్లాలో పోలీస్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలని, ఫార్మ్ హౌస్ లు, రిసార్ట్స్ లలో మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో సిసిటివిలను ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలపాలపైనా నిఘా పెట్టాలని, సస్పెక్ట్స్, రౌడీ షీటర్స్ రోజువారీ కార్యాచరణ పైన పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని,అవసరం అనుకుంటే వారి రోజువారీ కార్యాచరణను జిడి ఎంట్రీ చేయాలని, జిల్లాలో ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా పోలీస్ అధికారులు అందరూ కూడా కలసి పని చేయాలని, పోలీస్ అధికారులు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకొని, నేరస్థులకు శిక్ష పడే విధంగా చేయాలని ఐ జి పి తెలియజేశారు. అంతే కాకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, వృద్ధులు మరియు చిన్న పిల్లలకు సంబంధించిన కేసులలో పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనిచేయాలని వారికి ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఐ జి పి ఆదేశించడమైనది మరియు తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపను నిరోధించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపైనా కఠినమైన చర్యలు తప్పవని ఈ సంధార్బంగా ఐ జి పి తెలిపినారు. మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంతకు ముందు పేకాట కేసులలో నేరస్థులు అయిన రఫీయోద్దీన్ మరియు ప్రభాకర్ గుప్తా లకు జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో ఐ జి పి కౌన్సిలింగ్ చేయడం జరిగింది ఐ జి పి ఆదేశాల మేరకు ఇద్దరి పైన సస్పెక్ట్ షీట్ నమోదుచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి వికారాబాద్,పరిగి,తాండూర్ డిఎస్పి అధికారులు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్ ల ఎస్‌హెచ్‌ఓ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఫిక్స్..



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డులనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కూడా ఉప ఎన్నికలు జరిగిన నియోజకవర్గాల్లో ఓట్ల కోసం రేషన్ కార్డులు జారీ చేశారు. రాష్ట్రమంతా అర్హులు ఉన్నా రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఇది కూడా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కారణం. కాంగ్రెస్ తాము అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. పది నెలల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తోంది. ఇందులో భాగంగా కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇదివరకు సమావేశమై ఎవరెవరికి రేషన్‌కార్డులు ఇవ్వాలన్న అంశంపై చర్చించింది. తాజాగా సోమవారం(సెప్టెంబర్ 16న) మరోమారు సమావేశమైన కమిటీ రేషన్ కార్డుల జారీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈమేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులను విభజించి స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ హెల్త్ కార్డులు వేర్వేరుగా జారీ చేస్తామని ప్రకటించారు. రేషన్ బియ్యం అవసరం లేకున్నా ఆరోగ్యశ్రీ ప్రయోజనాలు పొందేలా స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని ప్రకటించారు.

అర్హతలపై ఈనెల 21న తుది నిర్ణయం..

తెల్ల రేషన్ కార్డుకు ఎవరు అర్హులు అనే అంశంపై ఇప్పటికే చర్చించామని ఈనెల 21న మరోమారు కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై విధి విధానాలను ఖరారు చేస్తామని వెల్లడించారు. తాజా సమావేశంలో దరఖాస్తుదారుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.2 లక్షలుగా నిర్ణయించామన్నారు. 3.5 ఎకరాల తరి, 7.5 ఎకరాల మెట్ట భూమి ఉన్నవారు కూడా అర్హులే అని పేర్కొన్నారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటకలో అర్హతలు పరిశీలించామని, అర్హతల్లో మార్పులపై ఈనెల 21న తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ప్రస్తుతం 91.68 లక్షల కార్డులు..

ఇదిలా ఉంటే.. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 91,68,231 రేషన్ కార్డులు ఉన్నాయి. గత ప్రభుత్వం కొత్తగా వాటిని రద్దు చేసి కొత్తగా 89,21,907 కార్డులు జారీ చేసింది. దీంతో 2,879,36,50 మంది లబ్ధి పొందుతున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వార్షికాదాయం పాతదే నిర్ణయించారు. పరిమితి పెంచితే కొత్తగా అర్హులు పెరుగుతారు. పెంచాలనే డిమాండ్ ఉంది. మరి కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం ఎలా ఉంటుంది అనేది ఆసక్తిగా మారింది.

### జనవరి నుంచి సన్న బియ్యం..

ఇదిలా ఉంటే.. 2025, జనవరి నుంచి తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పేదలు బియ్యం విక్రయించకుండా, అందరూ తినేలా బియ్యం అందిస్తామన్నారు. దొడ్డు బియ్యం పంపిణీతో రీసైక్లింగ్ అవుతుందని పేర్కొన్నారు. సన్న బియ్యంతో రీసైక్లింగ్, బ్లాక్ మార్కెట్ దందా ఆగిపోతుందని తెలిపారు. వానాకాలంలో పండించే సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ కూడా ఇస్తామని వెల్లడించారు.

# జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ మ్యానిఫేస్టో చూస్తే కళ్లు తిరగాల్సిందే

కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎక్కడ ఎన్నికలు జరిగినా దూకుడును ప్రదర్శిస్తుంది. ప్రధానంగా మ్యానిఫేస్టోతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. హామీలను గ్యారంటీల రూపంలో ఉంచుతూ ప్రజల ముందుకు వెళ్లి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతుంది. అందుకే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ఎలాగైనా జమ్మూ కాశ్మీర్ లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వ శక్తులను ఒడ్డుతుంది. హామీలతో ఓటు బ్యాంకును పెంచుకోవాలని చూస్తుంది.

రైతులే లక్ష్యంగా...

అందులో భాగంగానే జమ్మూ కాశ్మీర్ లోనూ కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫేస్టోను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే కిలో యాపిల్ కు కనీస మద్దతు ధర 72 రూపాయలు ప్రకటిస్తామని తెలిపింది. కాశ్మీర్‌లో యాపిల్ దిగుబడులు ఎక్కువ వస్తుండటంతో రైతులను ఆకట్టుకునే లక్ష్యంతో ప్రధానంగా వారిపైనే కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. రైతులను ఆకట్టుకునేందుకు అనేక రకాలుగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా యాపిల్ పంట పండిస్తున్న రైతులను ఆకట్టుకునేలా ఎన్నికల ప్రణాళికలను రూపొందించింది.




యువత కోసం...

తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీల్లో ప్రధాన హామీగా పేర్కొన్నారు. భూమిలేని, కౌలుదారులకు ఏడాదికి అదనంగా నాలుగువేల రూపాయల ఆర్థిక సాయం అందచేస్తామని తెలిపింది. ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిని 99 ఏళ్ల లీజుకు ఇస్తామని కూడా పేర్కొంది. ఇక యువతను ఆకట్టుకునేందుకు అధక్షిరంలోకి వచ్చిన నెల రోజుల్లోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని మ్యానిఫేస్టోలో కాంగ్రెస్ పేర్కొంది. ఇక అర్హులైన నిరుద్యోగులకు ప్రతి నెల 3,500 రూపాయలు నిరుద్యోగ భృతిని చెల్లిస్తామని తెలిపింది. రేపు జమ్మూ కాశ్మీర్‌లో తొలి విడత ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 24 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నియోజవర్గాల్లో ప్రచారం ముగిసింది. జమ్మూ కాశ్మీర్ లో ఉన్న 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 46 స్థానాలు మ్యాజిక్ ఫిగర్ గా ఉంది. అందుకే తొలి విడత జరిగే 24 అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే దిశగా కాంగ్రెస్ తన మ్యానిఫేస్టోను విడుదల చేసి ప్రజల్లోకి వెళ్లింది.

# తెలంగాణకు మళ్లీ వర్ష సూచన..

### సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 10 వరకు వర్షాలు!

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఏపీలోని విజయవాడ, గుంటూరు, ఏలూరు ప్రాంతాల్లో వర్షాలు, వరదలు బీభత్సం సృష్టించాయి. ఇటు తెలంగాణలోని ఖమ్మం, మహబూబాబాద్, కామారెడ్డి, వరంగల్ జిల్లాలపై వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. ఇప్పుడిప్పుడే ఆ వర్షాలు, వరదల నుంచి ప్రజలు కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో.. మళ్లీ వర్షాలు పడొచ్చు అనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకారం.. సెప్టెంబర్ 17వ తేదీన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈనెల 10వ తేదీ నుంచి ఏపీలో ఎక్కడో ఒకచోట వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే.. తెలంగాణ వెదర్‌మ్యాన్‌గా ప్రసిద్ధి చెందిన టి.బాలాజీ.. వర్షాల గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ సంవత్సరం తెలంగాణకు రుతుపవనాలు మరిన్ని ఎక్కువ రోజులు ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. దీంతో వర్షాలు అక్టోబర్ 20 వరకు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు.



అల్పపీడనాలు, తుఫానులు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉందని టి.బాలాజీ అంచనా వేశారు. సెప్టెంబర్ చివరి వారం, అక్టోబర్ మొదటి రెండు వారాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 10 వరకు తెలంగాణ అంతటా భారీ వర్షాలు కురుస్తాయని బాలాజీ వివరించారు. ఈ సమయంలో హైదరాబాద్‌లో కూడా గణనీయమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. అయితే.. వాతావరణ శాఖ నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కానీ.. గతంలో బాలాజీ ప్రెడిక్ట్ చేసినట్టు వర్షాలు కురిశాయి. దీంతో బాలాజీ చెబుతున్న విషయాలకు ప్రాధాన్యత ఏర్పడింది. రాబోయే రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందో అంచనా వేసి బాలాజీ తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వెల్లడిస్తున్నారు.

# రోజూ ఒక అరటి పండును తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడే పండ్లలో అరటిపండు ఒకటి. పలు పోషకాలతో కూడిన అరటిపండుని తినేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు.అరటిపండులో విటమిన్ సి, బి6 పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ 6 మెదడు పనితీరును పెంచుతుంది. అరటిపండులో మంచి మొత్తంలో ఫైబర్, పొటాషియం ఉంటాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పొటాషియం కంటెంట్ రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-ఎ, బి, సి, విటమిన్ బి6 ఉన్నాయి. మీరు అధిక బరువుతో ఉంటే అరటిపండ్లు బరువు తగ్గడానికి మరియు మీ ప్రేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది నాడీ వ్యవస్థను బలపరుస్తుంది. అరటి పండ్లలో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలకు మంచిది. కిడ్నీల ఆరోగ్యానికి కూడా ఇది ఉపకరిస్తుంది. వారానికి 2-3 అరటి పండ్లు తినే మహిళలు కిడ్నీ జబ్బుల బారిన పడే ముప్పు తక్కువని ఓ అధ్యయనంలో తేలింది. యాంటీఆక్సిడెంట్స్ వల్ల అంతర్గత, ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే కణాల నష్టాన్ని తగ్గించడానికి అరటి పండు ఉపయోగపడుతుంది. వ్యాధులబారిన పడకుండా రక్షిస్తుంది.రోజుకో అరటి పండు తినడం ద్వారా ఆస్తమా లక్షణాలు తగ్గుముఖం పడతాయి. అరటి పండ్లలో ఫైబర్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గించి, క్యానర్స్‌తో పోరాడతాయి. ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని అడ్డుకుని ఆస్తమా లక్షణాలను తగ్గిస్తాయి. అరటిపండు జీర్ణక్రియను బలోపేతం చేయడానికి ఉత్తమమైన పండుగా పరిగణించబడుతుంది.



డయేరియా చికిత్సకు ఇది అత్యంత అనుకూలమైన పండు. అరటిపండ్లను తీసుకోవడం వల్ల డయేరియా సమయంలో ఉపశమనం లభిస్తుంది, ఎందుకంటే వాటిలో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌లను భర్తీ చేస్తుంది. అరటిపండ్లు కడుపు నింపడంలో సహాయపడతాయి. కరిగే ఫైబర్ శ్లేష్మాన్ని నిర్మిస్తుంది. ఖాళీ చేయడాన్ని నెమ్మదిస్తుంది. ఇది ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. అనారోగ్యకరమైన ఆహారాన్ని తినకుండా చేస్తుంది. పచ్చి అరటిపండ్లను తీసుకోవడం వల్ల ఆకలి హార్మోన్లను నియంత్రిస్తుంది. ఇది కేలరీల తీసుకోవడం తగ్గిస్తుంది.ధమనుల్లోని అడ్డంకులను తొలగించి.. రక్తపోటును నివారిస్తాయి. రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి అరటి తోడ్పడుతుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com